1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 27 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 27 january 2025 PAGES : 8 PRICE : 5/-

## స్వర్ణాంధ్ర విజన్ దిశగా

# అడుగులు

- విజయవాడ మున్సిపల్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకం ఆవిష్కరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- గత ప్రభుత్వ పాలనతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైంది
- నిలిచిపోయిన ప్రాజెక్టులు, విచ్ఛిన్నమైన పాలనా వ్యవస్థతో ఏపీ సర్కార్‌పై భారం పడింది
- సార్వత్రిక , ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును అందించారు



"సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం దూరదృష్టి గల నాయకత్వం మార్గదర్శకత్వంలో నడుస్తోంది. గత పాలనలో దుష్పరిపాలన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయడం మన నైతిక కర్తవ్యం. మా సర్కార్ ఏడు శ్వేతపత్రాలు విడుదల చేసి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో తెలియజేశాం. ఎన్డీయే ప్రభుత్వం ఆర్థిక అవరోధాలను అధిగమించి రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తోంది."

– జస్టిస్ అబ్దుల్ నజీర్, గవర్నర్

3





## కర్తవ్యపథ్‌లో శకటం.. రాష్ట్రానికే గర్వకారణం'..

– డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 26)



గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీ కర్తవ్యపథ్‌లో ఏపీ శకటం ఏటికొప్పాక లక్కబొమ్మల్ని ప్రతిబింబించడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఈ విషయంపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. అదేవిధంగా సోషల్ మీడియా ఎక్స్ లోనూ ట్వీట్ చేశారు. ఏటికొప్పాక బొమ్మల ప్రాచుర్యం కోసం రాష్ట్ర అతిథులకు ఇచ్చే జ్ఞాపికల్లో వాటిని భాగం చేశామని తెలిపారు. గతంలో ఈ బొమ్మల కళాకారులిద్దరు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏటికొప్పాక శకటం పరేడ్‌లో ప్రదర్శించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# AIతో సీఎం

- కెమెరామెన్ లేకుండానే చంద్రబాబు సమావేశం ప్రత్యక్షప్రసారం
- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో సీఎం చంద్రబాబు వినూత్న ప్రయోగం
- కెమెరామెన్ లేకుండానే ప్రెస్‌మీట్ నిర్వహణ
- సీఎం చంద్రబాబు నివాసంలో 4 కెమెరాలతో మల్టీవీడియో కెమెరా సిస్టమ్ ఏర్పాటు
- దీనిద్వారానే అక్కడ నుంచి లైవ్ కవరేజీ



అత్యాధునిక టెక్నాలజీ వినియోగంలో చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నిత్యం కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఉంటారు. మోడర్న్ టెక్నాలజీని వినియోగించడంలో ముందుండే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వినూత్నం ప్రయోగం చేశారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అయితే మామూలుగా ప్రెస్‌మీట్ అంటే విలేకరులు, కెమెరామెన్‌లతో గందరగోళంగా ఉంటుంది. అందుకే సీఎం చంద్రబాబు వినూత్న ఆలోచనకు తెరతీశారు. వినూత్నంగా కేవలం విలేకరులతో మాత్రమే ప్రెస్‌మీట్ నిర్వహించారు. మరి కెమెరామెన్‌లు ఎక్కడ అనేదేగా మీ ప్రశ్న. అయితే అవేం అవసరం లేకుండా ఏఐతోనే ఈ సమావేశం పూర్తి చేశారు. ఏఐతో పనిచేసే సిస్టమ్ : వీడియోగ్రాఫర్లు, కెమెరామెన్‌లు లేకుండా పూర్తిగా ఏఐతో పనిచేసే సిస్టమ్?ను వినియోగించారు. ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో 4 కెమెరాలతో మల్టీవీడియో కెమెరా సిస్టమ్? ఏర్పాటు చేశారు. దీనిద్వారానే అక్కడ నుంచి లైవ్ కవరేజీ అందించారు. సమావేశం జరిగే హాల్‌లోకి చంద్రబాబు వచ్చిన సమయంలో ఒక కెమెరాకు సూచనలు - మిగతా3లో

## ఘనంగా గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సైనిక అమరవీరులకు మోదీ నివాళి





## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం!

- ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్!
- జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది
- ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది
- ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది.

## ప్రముఖుల రాకతో సందడిగా 'ఎట్ హోమ్'

విజయవాడ రాజ్‌భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమం

కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్

విజయవాడ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన ఆతిథ్య విందు ఎట్ హెూం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు హాజరు - మిగతా3లో



# స్వర్ణాంధ్ర విజన్ దిశగా అడుగులు



గణతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్రప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను ఆయన వీక్షించారు. పరిశ్రమలు, పర్యాటక, సెర్ప్, గృహనిర్మాణ శాఖ , పాఠశాల విద్య, నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ శకటాలు ఆకట్టుకున్నాయి.

అదేవిధంగా ఆరోగ్యశాఖ, మహిళాశిశు సంక్షేమం, జలవనరుల శాఖ, అటవీ, వ్యవసాయ, మత్స్య శాఖ , ఏపీసీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, ఇంధనశాఖ ఉద్యాన, స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర, ఆర్‌టీజీఎస్ శకటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏడు నెలల క్రితం ఏపీ తీవ్రమైన ఆర్థిక సమస్యల్లో ఉందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. వైఎస్సార్సీపీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతినట్లు చెప్పారు. నిలిచిపోయిన ప్రాజెక్టులు, విచ్ఛిన్నమైన పాలనా వ్యవస్థతో ఏపీ సర్కార్?పై భారం పడిందని తెలిపారు. ఈ గందరగోళం మధ్య, ఇటీవల జరిగిన సార్వత్రిక , ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును అందించారని గవర్నర్ వెల్లడించారు.

'రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తోంది. నిధులు విడుదల చేయడం వల్ల అమరావతి రాజధాని నగరంలోని నిలిచిపోయిన పనులను పునరుద్ధరించింది. పతనావస్థలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ద్వారా పునరుద్ధరించింది. పోలవరం ప్రాజెక్టును కేంద్రం మళ్లీ ట్రాక్‌లోకి తీసుకువచ్చింది. కేంద్రం సహకారంతో రాష్ట్ర ఆర్థిక స్థితిని స్థిరీకరించే దిశగా సర్కార్ కృషి చేస్తోంది' అని గవర్నర్ తెలిపారు.

ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రోడ్‌మ్యాప్‌ను రూపొందించిందని గవర్నర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్ష వికసిత్ భారత్ నెరవేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనంద కరమైన ఆంధ్రప్రదేశ్‌ని రూపొందించడమే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్? 2047 కోసం పది మార్గదర్శక సూత్రాలు రూపొందించామని వివరించారు.

"స్వర్ణాంధ్ర 2047 మన గణతంత్ర స్ఫూర్తి, మన కలలను ప్రతిబింబిస్తుంది. స్వర్ణాంధ్ర 2047 కోసం రూపొందించిన పది సూత్రాలు మన రాష్ట్ర పరివర్తనలో కీలకమైన పరిణామం. పేదరికం లేని ఆంధ్ర ప్రదేశ్‌ను రూపొందించడమే లక్ష్యం. రాష్ట్రాన్ని ప్రపంచానికి అనుసంధానించడానికి అపార తీరప్రాంతం ఉంది. అంతర్జాతీయ వాణిజ్యానికి ఇది రాష్ట్రాన్ని గేట్‌వేగా మారుస్తుంది. రాష్ట్రంలో పేదరికం సున్నా చేయడమే ప్రభుత్వ లక్ష్యం."

'ప్రభుత్వం వచ్చాక నెలవారీ పెన్షన్‌ను 3000ల నుంచి 4000లకి పెంచాం. అందరికీ ఇళ్లు, దీపం 2.0 సహా ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడానికి వంటి అనేక కార్యక్రమాలను చేపట్టాం. పేదరిక నిర్మూలన కార్యక్రమాలను పూర్తి చేస్తూ, మా సర్కార్ 'జీరో పావర్టీ–పీ4 పాలసీని మరింత ముందుకు తీసుకువస్తోంది. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, ఓబీసీలు, మహిళలు సంక్షేమం, అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.' అని జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు.

సమ్మిళిత వృద్ధి, సహా బలమైన సామాజిక–ఆర్థిక అభివృద్ధిని పెంపొందింపజేస్తామని గవర్నర్ తెలిపారు. సమీప భవిష్యత్?లో ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడులు రాబట్టేందుకు నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానం (4.0) రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు.

మరోవైపు ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేద్దామని సీఎం పిలుపునిచ్చారు.

# పండుగలన్నీ ఆదివారాలే...

**హైదరాబాద్ :** సెలవులు అంటే ఉద్యోగులకే కాదు, విద్యార్థులకు కూడా ఎంతో ఇష్టం! కానీ ఏటా లిమిటెడ్‌గా వచ్చే సెలవులే వీకెండ్‌లకు పడితే మాత్రం అసలు అసంతృప్తి తథ్యం. ఇప్పుడు అదే పరిస్థితి రిపబ్లిక్ డే (జనవరి 26) విషయంలో ఎదురైంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే ఆదివారం రోజుకు వచ్చింది. సాధారణంగా ఇది నేషనల్ హాలీడే అయినప్పటికీ, వీకెండ్‌కి పడిపోయిన కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు ప్రత్యేక సెలవును ఆస్వాదించలేకపోతున్నారు. "సంక్రాంతి తర్వాత వచ్చే ఈ బ్రేక్ చాలా అవసరమైంది.. కానీ వారం చివరికి వచ్చేయడంతో, సెలవు అని అసలు ఫీలింగే లేదు!" అని ఐటీ ఉద్యోగులు సోషల్ మీడియాలో తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఐటీ రంగంలో పని చేసే వారు వీకెండ్ హాలీడేస్‌ను స్మార్ట్‌గా ప్లాన్ చేసుకుని చిన్న ట్రిప్స్ ప్లాన్ చేసుకోవడం సాధారణం. అయితే, జనవరి 26 ఆదివారం రావడం వల్ల ఈసారి అదీ అసాధ్యమైంది. "ఒకరోజు ముందు లేదా తరువాత వచ్చుంటే నాలుగో శనివారం + ఆదివారం + రిపబ్లిక్ డే కలిపి లాంగ్ వీకెండ్ వచ్చేది" అంటూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఇదే సమస్య మార్చిలో కూడా ఎదురుకానుంది. ఉగాది (తెలుగు నూతన సంవత్సర దినోత్సవం) కూడా మార్చి 31, ఆదివారానికి వస్తోంది. అంటే ఉద్యోగులకు మరో సెలవు వృధా అయ్యిందన్న మాట. "ఏంటి బాబోయ్, ఏదైనా పెద్ద సెలవు వస్తుందనుకుంటే అది వీకెండ్‌కి పడుతుందే!" అని కొందరు మిమ్స్ పోస్ట్ చేస్తున్నారు. జనవరి 26, మార్చి 31 రెండూ వీకెండ్‌లకు వచ్చేయడంతో ఉద్యోగుల సెలవుల లెక్క తగ్గిపోతోంది. ఇకపై వచ్చే సెలవులైనా వర్కింగ్ డేస్‌లో వస్తాయా? లేకపోతే ఇవి కూడా ఇలాగే మిస్ అవుతాయా? అని ఉద్యోగులు, విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైతే 2025 కొత్త సంవత్సరంలో జనవరిలోనే పాఠశాలలు, కళాశాలలకు చాలా సెలవులు వచ్చాయి. జనవరి నెలలో నూతన సంవత్సరం, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం వంటి అనేక సెలవులు ఉంటాయి. 2025 జనవరి నెలలో మొత్తం 31 రోజులు ఉంటే, 8 రోజులు సెలవులు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ప్రకటించింది. కాబట్టి, విద్యార్థులు, ఉద్యోగులు ఆ రోజు పాఠశాలలు ,కార్యాలయాలకు వెళ్లకుండా ఎంజాయ్ చేశారు. జనవరి 13 సోమవారం భోగి పండుగ , జనవరి 14 మంగళవారం సంక్రాంతి సెలవు పండుగ ..మరుసటి రోజు, జనవరి 15న, కనుమ పండుగకు ఐచ్ఛిక సెలవు ప్రకటించారు. మునుపటి రోజు ఆదివారం.. కాబట్టి జనవరి 12 నుండి 15 వరకు వరుసగా నాలుగు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు వచ్చాయి. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ సెలవు దినం అవుతుంది. ఆ రోజు ఆదివారం కాబట్టి దానిని సాధారణ సెలవు దినంతో కలిపి ఉంచుతారు. జనవరిలో, 5, 12, 19, 26 తేదీలు ఆదివారాలు కాబట్టి, సాధారణ సెలవు దినం ఉంటుంది. ఈ నాలుగు రోజుల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మనం ఈ విధంగా చూస్తే, జనవరిలో సెలవులు విద్యార్థులకు, ఉద్యోగులకు బాగానే కలిసొచ్చిందని చెప్పొచ్చు.

# రక్షణ రంగంలో భారత్ మరో మైలురాయి

**ముంబై :** భారతదేశం స్వశక్తితో వ్యూహాత్మక ఆయుధాలను తయారుచేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకేస్తుంది. ఈ క్రమంలో సూపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో దృష్టిసారించింది.. తద్వారా దేశ రక్షణ రంగం సరికొత్త మైలురాళ్లను చేరుకుంటుంది. తాజాగా.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) విభాగమైన హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ల్యాబోరేటరీ (డీఆర్డీఎల్) దీర్ఘకాలిక సూపర్ సోనిక్ కంబష్టన్ రాంజెట్ (స్క్రాంజెట్) ఇంజిన్ ను విజయవంతంగా గ్రౌండ్ టెస్ట్ చేసింది. 120 సెకన్లపాటు గ్రౌండ్ టెస్ట్ జరిపినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. హైపర్ సోనిక్ క్షిపణులు ధ్వని వేగంకంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తాయి. అంటే ఇవి మాక్5 కంటే వేగంగా దూసుకుపోతాయిభారతదేశంలో అత్యంత విశ్వసనీయ ప్రొవైడర్ – స్టార్ హెల్త్‌తో ఆన్‌లైన్‌లో ఆరోగ్య భీమాను కొనండి. పన్ను ఆదా చేయండి, మీ ప్రియమైనవారికి అవసరమైన రక్షణను అందిస్తూ తక్షణమే భద్రత కల్పించండి. డీఆర్డీఓ చేపట్టిన ప్రయోగం విజయవంతం కావడం పట్ల చైర్మన్ డాక్టర్ వీ సమీర్ కామత్, ఇతర బృందాన్ని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభినందించారు. తరువాతి తరం హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో ప్రస్తుతం



విజయవంతం అయిన ప్రయోగం ఒక ముఖ్యమైన దశ అని చెప్పారు. డీర్డీవో అధికారి ఒకరు మాట్లాడుతూ.. అమెరికా, రష్యా, చైనా, భాతరదేశం హైపర్ సోనిక్ టెక్నాలజీపై పనిచేస్తున్న దేశాలలో ఉన్నాయని, ఈ సాంకేతికతకు కీలకం స్క్రామ్‌జెట్ ఇంజిన్‌లలో ఉందని తెలిపారు. హైపర్ సోనిక్ క్షిపణులు 5,400 కిలో మీటర్ల (మాక్ 5) వేగంతో ప్రయాణించగలవు. ఇవి ధ్వనివేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో మరో అడుగు ముందుకేసింది. భారతదేశం హైపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో వేగంగా ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో భారత్ సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలకు పెద్ద సవాలు అని చెప్పొచ్చు. ఎందుకంటే.. ఈ క్షిపణులను అత్యంత అధునాతన వాయు రక్షణ వ్యవస్థలతో ట్రాక్ చేయడం, అడ్డుకోవడం దాదాపు అసాధ్యంహైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధి చాలా సవాళ్లతో కూడుకున్నది. తక్కువ ఎత్తులో ప్రయాణించడం వీటి ప్రత్యేకత. హైపర్ సోనిక్ క్రూజ్ క్షిపణులు స్క్రామ్ జెట్ ఇంజిన్ లను ఉపయోగించుకొని తమ ప్రయాణ మార్గమంతటా హైపర్ సోనిక్ వేగాన్ని ప్రదర్శిస్తాయి. ఈ ఇంజిన్లు లోనికి వచ్చే గాలిని సంపీడనానికి గురిచేసి, ఇంధనంతో మిశ్రమం చేస్తాయి. ఆ తరువాత చెలరేగే ప్రజ్వలనతో సూపర్ సోనిక్ వేగం సాధ్యమవుతుంది.

## ప్రముఖుల రాకతో సందడిగా 'ఎట్ హెూమ్'



-మొదటిపేజీ తరువాయి

కావడంతో అక్కడ రాజకీయ సందడి నెలకొంది. వీరితో పాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**మంత్రి నారా లోకేశ్‌తో క్రీడాకారులు**

ఎమ్మెల్యేలలో యార్లగడ్డ వెంకటరావు, గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ప్రజా ప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీపీఐ రామకృష్ణ, వివిధ పార్టీల ముఖ్యనేతలు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. మరోవైపు క్రీడాకారులు అథ్లెట్ వై.జ్యోతి, కోనేరు హంపి తదితరులు హాజరయ్యారు. క్రీడాకారులు మంత్రి నారా లోకేశ్?తో కొద్దిసేపు మాట్లాడారు. సీఎం చంద్రబాబు దంపతులు, గవర్నర్ అబ్దుల్ నజీర్, హైకోర్టు సీజే, పవన్ కల్యాణ్ ఒకే చోట కూర్చుని ఆతిథ్యాన్ని స్వీకరించారు. గవర్నర్, సీఎం కొద్దిసేపు చర్చించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథుల వద్దకు గవర్నర్ స్వయంగా వెళ్లి పలకరించారు. 76వ గణతంత్ర దినోత్సవానికి రాజభవన్ ప్రాంగణాన్ని పూలు, లైటింగ్?తో అందంగా అలంకరించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సీఎం చంద్రబాబుతో కొద్దిసేపు చర్చించారు. ఎమ్మెల్యేలు వెనిగండ్లరాము, యార్లగడ్డ వెంకట్రావ్, మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు ఒకే చోట ఉన్న సందర్భంలో డిప్యూటీ స్పీకర్ వారి వద్దకు వెళ్లి పలకరించారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన ఎట్ హెూం కార్యక్రమం గంటన్నరపాటు కొనసాగింది.

## AIతో సీఎం

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వడం ద్వారా ఆయన్ను సెంటర్‌గా చేసుకుంటూ అదే వీడియో రికార్డింగ్ స్టార్ట్? చేసింది. చంద్రబాబు నాయుడు సెంటర్ ఫ్రేమ్‌లో ఉండేలా చూసుకుంటూ అవసరమైన సర్దుబాట్లు చేసుకొని వీడియో ఔట్‌పుట్ ఎంతో క్లారిటీగా వచ్చింది. 8 మందితో చేసే పనిని ఈ ఏఐ కెమెరా వ్యవస్థ ద్వారా కేవలం ఒక్కరితోనే చేసేయొచ్చు. ఫలితంగా మీటింగ్? హాల్?లో గజిబిజిగా ఎక్కువమంది అటూ, ఇటూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఎటువంటి గందరగోళానికి అవకాశం ఉండదు. నో మ్యాన్ విధానంలో ఆటోమేటిక్‌గా వీడియో రికార్డింగ్ పని? జరుగుతుంది. సొంత నిధులతోనే: వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2025కి దావోస్‌కి వెళ్లిన వచ్చిన అనంతరం పర్యటన విశేషాలను చెప్పేందుకు చంద్రబాబు శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ ఏఐ సాంకేతికతను వినియోగించారు. మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ఏఐ సాంకేతిక కెమెరా సిస్టంను ఏర్పాటు చేయించారు. సీఎం క్యాంపు కార్యాలయమైన ఉండవల్లి నివాసంలో ప్రభుత్వ నిధులతో ఈ సిస్టంను ఏర్పాటు చేసే అవకాశమున్నా, మంత్రి లోకేశ్ మాత్రం అందుకు అంగీకరించలేదు. తన సొంత నిధులతోనే ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు.

## బీజేపీకి రాజ్యాంగం అంటే గౌరవం లేదు



**విజయవాడ:** ఆంధ్ర రత్న భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. మనకున్న ఈ హక్కులు అన్ని మన రాజ్యాంగం కల్పించినవేనని.. బీజేపీకి రాజ్యాంగం అంటే గౌరవం లేదని విమర్శించారు. స్వాతంత్ర్య పౌరులను సయితం అవమానిస్తోందని, అంబేద్కర్‌ను హేళన చేస్తోందని, మహాత్మ గాంధీని విలన్‌గా చూపిస్తున్నారని, మహాత్మను చంపిన గాడ్సేకి గుడులు కడుతున్నారని దుయ్యబట్టారు. మతం,కులం పేరుతో బీజేపీ నేతలు కలహాలు రేపుతున్నారని, దేశ సంపదను ప్రధాని మోదీ దోస్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

బాబుది తెరముందు పొత్తు.. జగన్ ది తెరవెనుక పొత్తు..

ప్రధాని మోదీ ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారని, పార్లమెంట్ వేదికగా అంబేద్కర్‌ను అవమానించారని వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపిలో ఉన్న రెండు పెద్ద పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్‌టీపీలు బీజేపీతో జత కట్టాయని, బీజేపీ చేస్తున్న అన్యాయానికి వత్తాసు పలుకుతున్నాయని దుయ్యబట్టారు. విభజన హామీలపై బీజేపీ మోసం చేసినా.. ఆ రెండు పార్టీలు పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుది తెరముందు పొత్తు అయితే.. మాజీ సీఎం జగన్‌ది తెరవెనుక పొత్తు అని అన్నారు.

జగన్ బీజేపీకి గులాం గిరీ

జగన్ బీజేపీకి గులాం గిరీ చేశారని, వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శించారు. వైఎస్సార్‌సీపీకి దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే వారి పట్ల కృతజ్ఞత భావం లేదన్నారు. బీజేపీ దళితులను అవమనిస్తుంటే కనీసం చిన్న ఖండన కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అంబేద్కర్‌ను అవమానిస్తే వైఎస్సార్‌సీపీ ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహాలు పెడితే గౌరవం ఉన్నట్లు కాదని.. పార్లమెంట్ వేదికగా అంబేద్కర్‌కు అవమానం జరిగితే జగన్ మౌనం వహించారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడలేదని, అంబేద్కర్‌ను అవమానిస్తే ఆ రెండు పార్టీలకు చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు.

బీజేపీతో ప్రమాదం పొంచి ఉంది

బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని, బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని మార్చుతుందని, అలాగే రిజర్వేషన్లు కూడా ఎత్తేస్తుందని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ ఈ దేశ సంపదను అదానీకి కట్ట బెడుతోందని, ఇంకా అధికారంలో ఉంటే మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ దేశానికి మేలు చేసేది కాంగ్రెస్ మాత్రమేనని వైఎస్ షర్మిల అన్నారు.



## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో "ఎట్ హోం"

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఆదివారం సాయంత్రం నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం సందడిగా సాగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా జడ్జి ఏ భారతి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, (తరువాయి 5లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
### స్వర్ణాంధ్ర విజన్‌తో పేదరిక నిర్మూలన
### మౌలిక సదుపాయాల కల్పన
### వనరుల సమర్ధ నిర్వహణపై ప్రత్యేక దృష్టి
### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 26)

జిల్లా సమ్మిళిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఆమె జాతీయ పతాకావిష్కరణ గావించి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌తో కలసి పోలీసు, ఎన్.సీ.సి. దళాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్ బాబు, ఆర్‌డిఓ బి చిన్న ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ కలెక్టర్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ స్వర్ణాంధ్ర విజన్ –2047లో భాగంగా పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వనరుల సమర్ధ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ , మొదలైన 10 సూత్రాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఐదేళ్లలో 15% కంటే ఎక్కువ వృద్ధిరేటుతో జిల్లాలో సమ్మిళిత అభివృద్ధి సాధన లక్ష్యంగా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. జిల్లాలో 18 సంవత్సరముల లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని, సరైన విద్యను అందించి, భద్రతకు భరోసా కల్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో " బంగారు బాల్యం " కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాలను, గ్రామాలను వ్యర్థ రహిత పరిశుభ్ర పట్టణాలుగా గ్రామాలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంలో భాగంగా జిల్లాను పరిశుభ్రమైన , ఆరోగ్యవంతమైన , ఆనందమయమైన జిల్లాగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. వివిధ స్థాయిలలో " మీకోసం " కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, జిల్లా కేంద్రంలో వినూత్న రీతిలో మీకోసం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఉచితంగా అర్జీలను రాయడం, సంబంధిత శాఖాధికారుల వద్దకు తీసుకువెళ్లేలా సహాయకులను ఏర్పాటు చేయటం, తమ వంతు వచ్చేవరకు కూర్చునే సౌకర్యాన్ని కల్పించి మంచినీళ్లు , టీ అందించడం చేస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సులలో జిల్లా వ్యాప్తంగా 16 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని , వాటిలో మూడు వేలకు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సర్వే రికార్డులలో ఉన్న లోపాలను సరిచేసి భూమికి సరిహద్దులు చూపడమే కాకుండా వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా సంపూర్ణంగా తెలపడం మరియు హక్కుదారులకు శాశ్వత ల్యాండ్ టైటిల్ ఇవ్వడం కోసం " భూముల రీ సర్వే ప్రాజెక్టు " ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం జిల్లాలోని 38 మండలాల్లో ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున భూముల సర్వే కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. జిల్లాలో 45 వేల సాగుదారు ధ్రువీకరణ పత్రములు మంజూరు చేయటం లక్ష్యము కాగా , ఇప్పటివరకు 43 వేలకు పైగా ధ్రువీకరణ పత్రాలను జారీ చేశామన్నారు. 2024 – 25 వ్యవసాయ సంవత్సరానికి గాను జిల్లాకు లక్షా 75 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయించగా ఇప్పటివరకు లక్ష 56 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేసామని, ప్రస్తుత అవసరాల కొరకు 47 వేలకు పైగా మెట్రిక్ టన్నుల వివిధ రకాలైన ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న, సన్న కారు మరియు నిరుపేద పశు పోషకులకు పశువులు గొర్రెలు, మేకలు మరియు కోళ్లకు షెడ్లు నిర్మించుకునేందుకు తొలివిడతగా 1075 షెడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. పశువుల షెడ్ల నిర్మాణం కొరకు 90 శాతం, జీవాలు, కోళ్ల షెడ్ల నిర్మాణం కోసం 70% రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 2024–25 సంవత్సరానికి గాను సముద్రపు చేపల వేట నిషేధకాల మృతిని రూ.20 వేలు మంజూరు చేయుటకు జిల్లాలో 5,429 మంది లబ్ధిదారులు గుర్తించామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. (తరువాయి 4లో...)











### రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయం

అంబేద్కర్ ఆశయాలకనుగణంగా కూటమి పాలన

రాష్ట్ర సాంఘీ, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





# త్రివర్ణ శోభితం



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 26)

భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా అంతటా ఘనంగా జరిగాయి. ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సాహభరితంగా సాగిన రిపబ్లిక్ డే వేడుకల్లో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి కలెక్టర్ తమీమ్ ఆన్సారియా జాతీయ పతకానికి వందనం సమర్పించారు. సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాను టాప్‌లో నిలపడమే తమ లక్ష్యమని కలెక్టర్ సందేశంలో చెప్పారు. అనంతరం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నివేదించారు. దేశభక్తి గీతాలు, చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, ప్రముఖులకు జిల్లా కలెక్టర్ రిపబ్లిక్‌డే అవార్డులను అందజేశారు.

**జిల్లాలోని వాడవాడలా జాతీయ పతకాలు రెపరెపలాడాయి.**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఒంగోలులోని స్థానిక పోలీసు కవాతు మైదానంలో ప్రకాశం జిల్లా పోలీసు సిబ్బంది అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీసు మైదానంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ పతాకావిష్కరణ చేసి, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు ప్రత్యేకంగా అలంకరించిన పెరేడ్ వాహనం ఎక్కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీసు పెరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ కమాండర్‌గా ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు, హెూమ్ గార్డ్స్, ఎన్‌సీసీ క్యాడెట్లు నుండి 7 ప్లాటూన్‌లు కవాతు నిర్వహించాయి. జాతీయ సమైక్యత, దేశభక్తి ఉప్పొంగేలా వివిధ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు, కళా బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులను, భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించు కున్నారు. ఎందరో మహనీయులు, మేధావులు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, 1950 జనవరి 26వ తేది నుంచి (తరువాయి 5లో...)



వాడవాడలా జాతీయ పతకాలు రెపరెపలు
జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
జాతీయ జెండాకు గౌరవ వందనం చేసిన జిల్లా కలెక్టర్ తమీమ్ ఆన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు
ఆకట్టుకున్న పోలీసు పెరేడ్, శకటాల ప్రదర్శన
జాతీయ సమైక్యత, దేశభక్తి ఉప్పొంగేలా సాంస్కృతిక కార్యక్రమాలు
అబ్బురపరిచిన పోలీస్ జాగిలాల విన్యాసాలు
పోలీస్ స్వాట్ టీం, అగ్ని మాపక టీం సాహసాలు

# జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
































"అందరికీ గృహ నిర్మాణం" అనే ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 63,279 గృహాలకు 1,80,000 యూనిట్ ధరతో నిర్మించుటకు మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో 22,060 గృహాల నిర్మాణం పూర్తికాగా, 23,157 గృహాల నిర్మాణం పురాతలో ఉన్నట్లు చెప్పారు. మిగిలినవి ప్రారంభించాల్సి ఉందన్నారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 2024-25 సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా ఇప్పటివరకు 14,762 స్వయం సహాయక సంఘాలకు 1082 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద 2024 డిసెంబర్ నెలకు సంబంధించి 2,85,438 మంది లబ్ధిదారులకు రూ.122.78 కోట్ల రూపాయలను పంపిణీ చేశామన్నారు. జిల్లాలో మూడో తరగతి నుండి పదో తరగతి వరకు చదివే పేద ఎస్సి విద్యార్థుల కోసం 61 ప్రీ మెట్రిక్ హాస్టళ్ళు, 20 పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ల నిర్వహిస్తున్నామన్నారు. ఎస్టి విద్యార్థుల కోసం ఐదు కాలేజీ హాస్టల్లు , 15 ఆశ్రమ పాఠశాలలు, 8 రెసిడెన్షియల్ పాఠశాలలు, ఒక ప్రీ మెట్రిక్ బాలుర హాస్టల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే బిసి విద్యార్థుల కోసం 66 ప్రీ మెట్రిక్ హాస్టళ్ళు, 16 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళు నిర్వహిస్తున్నామని, అన్ని వసతి గృహాలు మరియు ఆశ్రమ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒక స్కిల్ కాలేజీని ఒంగోలులో మరియు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని, వీటి ద్వారా ప్రస్తుత సంవత్సరములో 560 మంది యువతకు శిక్షణ ఇచ్చి 275 మందికి ఉపాధి కల్పించామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 28 ఉద్యోగ మేళాలను నిర్వహించి 995 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో 24 ఎంప్లాయిబిలిటీ స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి 2573 మంది యువతకు శిక్షణ ఇచ్చామన్నారు. నెలలు నిండకుండానే తక్కువ బరువుతో పుట్టిన బిడ్డలందరికీ ప్రత్యేక సంరక్షణ కోసం రాష్ట్రంలోనే తొలిసారిగా " కంగారు మదర్ కేర్ సెంటర్ " ను కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించినట్లు కలెక్టర్ ప్రకటించారు. ప్రస్తుత సంవత్సరంలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ద్వారా 7619 మంది కాన్పు అయిన మాత శిశు వులను వారి ఇంటి వద్దకు సురక్షితంగా చేర్చామన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 28670 మందికి రూ.61.73 కోట్లతో ఆపరేషన్లు జరిగినట్లు చెప్పారు. ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం కింద 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు కోసం 23 కోట్ల రూపాయలు మంజూరు కాగా, పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం కోసం "మనబడి-మన భవిష్యత్తు" పేరుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఫేస్-2 లో 977 పాఠశాలల్లో రూ.417 వ్యయంతో మౌలిక వసతులు అదనపు తరగతి గదులు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 2,327 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,66,395 మంది విద్యార్థులకు నిర్దిష్ట మెనూతో పౌష్టిక ఆహారాన్ని మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ కాలేజీలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుత విద్య సంవత్సరానికి 2,400 పాఠశాలల్లో 1,93,440 మంది విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం ద్వారా ప్రత్యేక కిట్లు అందించామన్నారు. జిల్లాలోని 6,70,627 రైస్ కార్డు కలిగిన కుటుంబాలకు 1,392 రేషన్ షాపుల ద్వారా సరుకులను వారి గడప వద్దకే 345 ఎం.డి.యు. వాహనాల ద్వారా అందిస్తున్నామన్నారు. దీపం 2 పథకం ద్వారా 2024 సంవత్సరం నవంబరు ఒకటవ తేదీ నుండి ప్రతి రైస్ కార్డుదారునికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు మొదటి విడతగా ఇప్పటివరకు 3,09,330 మంది లబ్ధిదారులకు రూ.25.11 కోట్లను వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. జిల్లాలో 25 భారీ పరిశ్రమలు, 27,190 సూక్ష్మ చిన్న, మధ్యతర పరిశ్రమలు పనిచేస్తున్నాయని వీటి ద్వారా 57,623 మందికి ఉపాధి లభిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.18 కోట్ల పని దినములు కల్పించి రూ.247.55 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల పనులకు 170 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లు సిసి డ్రైన్లు మరియు బిటి రోడ్లు అలాగే జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలను అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లు నిర్మించేందుకు రూ.1320 పనులకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. వీటిలో 1197 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. తద్వారా ఇప్పటివరకు రూ.106.17 కోట్లను ఖర్చు చేశామన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును వనరుగా తీసుకుని పశ్చిమ ప్రకాశం ప్రాంతం నందు మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.1290 కోట్ల అంచనా తో 578 ఆవాసాలకు తాగునీటిని అందించే పనులకు టెండర్లు పిలిచామన్నారు. త్వరలోనే కొత్త ఏజెన్సీ తో ఒప్పందం చేసుకుని పని ప్రారంభించేల చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేసి జిల్లాలోని 1,19,000 ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని, 9,50,000 మంది జనాభా తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించమన్నారు ఈ పనికి రూ.507 కోట్ల బడ్జెట్ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా గుండ్లకమ్మ రిజర్వాయర్ 15 స్పిల్ గేట్ల మరమ్మతు పనులు కూడా ముగింపు దశకు వచ్చాయన్నారు. ప్రస్తుతం మూడు టీఎంసీల నీరు సాగు, తాగు అవసరాలకు రిజర్వాయర్ లో అందుబాటులో ఉందన్నారు. పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తి చేయటానికి రూ.224 కోట్ల పరిపాలన అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని కలెక్టర్ చెప్పారు. గుంతలు లేని రహదారుల పథకం కింద 221 కిలోమీటర్ల పొడవు గల రహదారుల మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 108 కిలోమీటర్ల రహదారుల మరమ్మతులు పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 848 కిలోమీటర్లు దెబ్బతిన్న తారు రోడ్లను మరమ్మతులు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. మిషన్ ప్యాట్ హెూల్ కార్యక్రమం ద్వారా రూ.12.21 కోట్ల విలువైన 100 ప్యాచ్ వర్క్ పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. మరో 111 పనులకు సంబంధించి తొమ్మిది కోట్లకు పైగా విలువైన టెండర్లను పిలిచామన్నారు.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సెర్ప్, హౌసింగ్, పౌరాసరఫరాలు, గిరిజన, పరిశ్రమలు, విద్యా, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ, డ్వామా, వ్యవసాయ అనుబంధం, ఇంధన, మున్సిపల్ శాఖల అధికారులు తమ శాఖల తరఫున అమలు చేస్తున్న పథకాలను తెలియ చేసేలా శకటాలను ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, మున్సిపల్ శాఖలకు సంయుక్తంగా మొదటి బహుమతి లభించింది. విద్యుత్, డ్వామా విభాగాలకు సంయుక్తంగా ద్వితీయ బహుమతి లభించింది. సెర్ప్, హౌసింగ్ విభాగాలకు సంయుక్తంగా తృతీయ బహుమతి లభించింది.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఒంగోలుకు చెందిన డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, సూర్య ఉన్నత పాఠశాల, సెయింట్ జేవియర్ ఉన్నత పాఠశాల, అపెక్స్ ఉన్నత పాఠశాల, గుంటూరు ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల, సింగరాయకొండ లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. డ్రీమ్స్, అంబేద్కర్ గురుకుల పాఠశాల, అపెక్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

**ప్రత్యేక స్టాల్స్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను సందర్భంగా మెప్మా, డిఆర్డిఏ, ఆత్మ, ప్రకృతి సేద్యం, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసిడిఎస్, ఇరిగేషన్, ఒంగోల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, పంచాయతీరాజ్, రోడ్లు భవ నాలు, ఆయుష్ , విద్య, గనులు భూగర్భవనరులు, అటవీ, పశుసంవర్ధక శాఖల అధికారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు వీటిని ఆసక్తిగా తిలకించారు. వీటిలో గనుల శాఖ మొదటి బహుమతి పొందగా, ఆర్ డబ్ల్యు ఎస్ కు ద్వితీయ బహుమతి, వ్యవసాయ శాఖకు తృతీయ బహుమతి లభించాయి.

**వినూత్నంగా స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సన్మానం...**

స్వాతంత్ర్య , గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇప్పటివరకు వారికి టెంట్ లో కేటాయించిన కుర్చీల వద్దకే వెళ్లి కలెక్టర్, ఎస్పీ, ప్రజా ప్రతినిధులు సన్మానం చేసేవారు. ఈసారి అందుకు భిన్నంగా, వినూత్నంగా వీరిని ప్రధాన వేదిక పైన కూర్చోబెట్టి సన్మానించారు. సన్మానం పొందిన వారిలో కరవది వెంకటేశ్వర్లు గారి కుమార్తె కరవది సుబ్బలక్ష్మి, ఆమె భర్త కూరపాటి శేషగిరి, టంగుటూరి ప్రకాశం పంతులు గారి ముని మనవడు టంగుటూరి సంతోష్ కుమార్, పర్వతం వెంకటేశ్వరరావు కుమారుడు పర్వతం రాంప్రసాద్ ఉన్నారు.

**ప్రశంసా పత్రాలు..** విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనపరిచినందుకు అధికారులు ఉద్యోగులు తోపాటు స్వచ్ఛంద సంస్థలకు కలిపి ఈ సారి 512 ప్రశంసాపత్రాలను కలెక్టర్, ఎస్పీ అందించారు.

## టీడీపీ ఆఫీసులో గణతంత్ర వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా, పేద, ధనిక తారతమ్యం లేకుండా సమ న్యాయం దొరికే విధంగా నేతలు, అధికారులు నడుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, గోగినేని రామారావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కపిల్ భాష, ఆర్ల వెంకటరత్నం, మేరీ రత్నకుమారి, తదితర నాయకులు, మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

## జెడ్పీ హైస్కూల్‌లో జెండా ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)

పొదిలిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పొదిలిలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు పాల్గొని జండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులతో పలు స్వతంత్ర పోరాట యోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యారంగంలో తీసుకొస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. గతంలో స్కూలుకు కంప్యూటర్ అవసరం ఉందని ఉపాధ్యాయుల బృందం తెలియజేయగా పాఠశాలకు కొరతగా ఉన్న కంప్యూటర్‌ను ఉపాధ్యాయుల బృందం సమక్షంలో అందజేయడం జరిగింది. గతంలో శ్రావణి వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు ముఖ ద్వారం కూడా నిర్మించారు. అనంతరం శ్రావణి వెంకటేశ్వర్లుకి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, అభిబుల్లా ఫౌండేషన్ అభిబుల్లా , జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ రసూల్, స్కూల్ చైర్మన్ భాష, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర వేడుకలు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 26)

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ కృష్ణ చైతన్య




అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగం మన కల్పించిన హక్కులను సమర్థవంతంగా వినియోగించుకొని ముందుకు పోవాలని, ఎంతోమంది ప్రాణ త్యాగఫలమే మనకు ఈ గణతంత్ర దినోత్సవం వచ్చిందని తెలిపారు. అలానే ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు కూడా మంచి నడవడికతో ముందుకు సాగాలని జీవితంలో మంచి ప్రగతిని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల డైరెక్టర్ టి అశోక్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి వీ అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిమ్స్ హాస్పిటల్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

కిమ్స్ హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్స్ నర్సింగ్ కాలేజీ ఒంగోలులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పూర్వకంగా ప్రారంభమైన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ గింజుపల్లి కల్పనా, గౌరవ అతిథిగా డాక్టర్ సుంకర సుజిని హాజరై వేడుకలను మరింత ఘనంగా వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి గిరి నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి, కిమ్స్ హాస్పిటల్ యొక్క ప్రముఖ వైద్యులు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ గింజుపల్లి కల్పనా మాట్లాడుతూ ప్రతి వైద్య సంస్థ దేశ ప్రజలకు అధిక స్థాయి వైద్య సేవలను అందించడమే తన అత్యంత కర్తవ్యంగా భావించాలి. ఇలాంటి వేడుకలు మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గుర్తు చేస్తాయి, అలాగే మన సమాజానికి చేసే సేవలను మెరుగుపరచడానికి మనల్ని ప్రేరేపిస్తాయి అని చెప్పారు. డాక్టర్ సుంకర సుజిని మాట్లాడుతూ వైద్య రంగం ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది. కిమ్స్ హాస్పిటల్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ముందుండి సేవలందిస్తోంది. ఇక్కడి వైద్యుల అంకితభావం ప్రజల మన్ననలు పొందుతోంది. ఈ ఆరోగ్య సంస్థ మరింత శ్రేయస్సు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను'అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి గిరి నాయుడు , సీఓఓ కె అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు కిమ్స్ హాస్పిటల్‌లోని ప్రతి ఒక్కరి కృషి, సమిష్టి ప్రయాసలను ప్రతిబింబిస్తాయి. వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించడమే మన ధ్యేయం" అని తెలిపారు. ఈ వేడుకల్లో కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి పాటలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వేడుకలు ముగిసాయి.



# ఉత్తమ అవార్డు అందుకున్న పొదిలి ఎస్ఐ వి వేమన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారరం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా పొదిలి ఎస్ఐ వి వేమన ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ వి వేమనను పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 26)

ఎంపీడీవో కార్యాలయం నందు 76వ జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. రంగ సుబ్బరాయుడు మరియు ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగం రూపొందించడానికి అప్పటి నాయకులు చేసిన కృషిని గుర్తుచేసి వారికి జేజేలు పలికారు. అనంతరం పిల్లలకు స్వీట్ పంచారు.

## రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయం

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జనవరి 26)

రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం. రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయం. అంబేద్కర్ ఆశయాలకనుగణంగా కూటమి పాలన సాగుతోంది. వైసీపీ 5 ఏళ్ల పాలనంతా రాజ్యాంగ ఉల్లంఘన, చట్ట ధిక్కరణతో అంబేద్కర్ ని అవమానించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

# త్రివర్ణ శోభితం




రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత భారత దేశం సర్వ సత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. జిల్లా ప్రజలనుద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నివేదించారు. ప్రకాశం జిల్లా పోలీస్ స్వాట్ టీం శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల ప్రాణాలను కాపాడుటలో తమ విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా ప్రదర్శించినారు. తీవ్రవాదులు, సంఘవిద్రోహ శక్తుల నుండి ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు మరియు విఐపిలను ఏదైనా ప్రాంతంలోని గదిలో బంధించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానమైన డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శత్రువులు ఉంటున్నా ప్రదేశాన్ని గుర్తించి, ఆ ప్రదేశమునకు మన స్వాట్ కమాండోలు చేరుకొని, చాకచక్యంగా శత్రువులను హతమార్చి ప్రముఖలను ఎలా రక్షిస్తారో డెమో ద్వారా చాలా అద్భుతంగా ప్రదర్శించారు.

### ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

విన్యాసాలులో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ,ఎస్పీకి చీటా, మ్యాగీ, జాకీ ,రాజా అనే జాగిలాలు గౌరవ వందనం చేశాయి. ఒబిడియన్స్ వ్యాయామం అనంతరం మ్యాగీ జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించింది. అనంతరం జాకీ జాగిలం తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటుకుంటూ



లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేసింది. ఈ జాగిలాలు పేలుడు పదార్థాలు, హత్యలు, దొంగతనాలు , ఇతర నేరాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ జాగిలాలు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.

### అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్

అగ్ని ప్రమాదం, విపత్కర పరిస్థితుల్లో స్పందించే విధానము, ఎలా రక్షించుకోవాలి అనే విషయాలపై అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది ఆయిల్ ఫైర్ అయినప్పుడు ఎలా ఫోమ్ ద్వారా ఆర్పుతారో, విపత్కర పరిస్థితుల్లో చెట్లు పడిపోయినప్పుడు ఎలా తొలగించాలో, బిల్డింగులు కూలినప్పుడు అందులోని చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షించాలో, ఐరన్ రాడ్లను ఏ విధంగా కట్ చేయాలో చక్కని డెమో ద్వారా అద్భుతంగా చేశారు. పోలీస్ డ్రోన్ కెమెరాలపై ప్రత్యేకంగా అలంకరించిన జాతీయ జెండాలు ఆకాశంలో అద్భుతంగా కనిపించి, అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను కలెక్టర్ , ఎస్పీ దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం, వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కలెక్టర్, ఎస్పీ , ప్రజాప్రతినిధులు సందర్శించారు. రిపబ్లిక్ డే పెరేడ్‌ను అద్భుతంగా ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచిన 3వ ప్లటూను కమాండర్ ట్రాఫిక్ ఆర్ఎస్సై అస్లమ్(ఏఆర్), రెండవ స్థానంలో నిలిచిన 7వ ప్లటూను కమాండర్ కె.శివనారాయణ (ఎన్‌సీసీ)ఎస్‌యు 34(ఏ)బీఎన్,పేస్ కాలేజీ ,మూడవ స్థానంలో నిలిచిన 4వ ప్లటూన్ కమాండర్ వుమన్ ఎస్సై కృష్ణ పావని(వుమన్) లకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రశంసా ప్రతాలను,ట్రోఫీలు అందించారు. పెరేడ్




కమాండర్ గా ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావుకు ప్రశంసా ప్రతం అందించారు. స్వాట్ టీమ్ చేసిన సాహసాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ,ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా సిబ్బందిని అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచిన డ్రీం టెక్నో స్కూల్, ఒంగోలు, రెండో స్థానంలో నిలిచిన అంబేద్కర్ గురుకుల పాఠశాల, సింగరాయకొండ, మూడవ స్థానంలో నిలిచిన అపెక్స్ స్కూల్ చీమకుర్తి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీల ప్రశంసా ప్రతాలను అందజేశారు. అలాగే జిల్లాలో పోలీస్ శాఖ ,వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, డీఆర్ఓ బి చిన్న ఓబులేసు, పోలీసులు ,పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రముఖులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో "ఎట్ హోం"

టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, మార్క్‌ఫెడ్ ఎండి మునజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, సాంస్కృతిక కమిషన్ చైర్ పర్సన్ తేజస్విని, రైతు మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి అధికారిని కలెక్టర్ స్వయంగా పలకరించి ఆహ్వానించారు. వీరి కోసం వివిధ రకాల అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అధికారులను అలరించాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ సందర్భంగా " రూపు తెరా మస్తానా" అంటూ హిందీ పాట, "భలే మంచి రోజు..." అంటూ తెలుగు పాట పాడి అందరినీ ఉత్సాహపరిచారు. విధుల నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా గడిపారు. రెట్టించిన ఉత్సాహంతో జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని కలెక్టర్ సన్మానించారు.











# దోపిడీలో బ్రిటిష్ వాళ్ళని మించిన బీజేపీ

**రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలం**
**కొనసాగుతున్న నల్ల వ్యవసాయ చట్టాలు**
**వ్యవసాయ రంగాన్ని మరింత దోపిడీ చేసేలా**
**దొడ్డి దారిన మరిన్ని చట్టాలు అమలుకు సిద్ధమైన కేంద్రం**
**రైతులు పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు**
**సీటు ప్లస్ 50% మద్దతు ధర చట్ట బద్ధం చేయాల్సింది**
**కేంద్రం నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి**
**ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచడమే కాకుండా కూలిరేట్లు పెంచి,**
**పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింప చేయాలి**
**ఆదివాసీల హక్కులను కాపాడుతూ, అక్రమ మైనింగుకు అడ్డుకట్ట వేయాలి**
**సంయుక్త కిసాన్ మోర్చా నిరసన ర్యాలీలో పలువురు వక్తలు**
**విజయవంతంగా ట్రాక్టర్, బైక్, ఆటోల ర్యాలీ**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**
దేశంలో రైతాంగాన్ని, కార్మికులను, వ్యవసాయ కార్మికులను, ప్రజలను దోపిడీ చేయడంలో బిజెపి పాలకులు బ్రిటిష్ వారిని మించిపోయారని రైతు సంఘాల నాయకులు, కార్మిక నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ధ్వజమెత్తారు. దేశంలో రైతాంగ, కార్మిక,, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో నిరసన ట్రాక్టర్, బైక్, ఆటోల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఒంగోలులోని మినీ స్టేడియం వద్ద నుండి నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్, చర్చి సెంటర్, మిరియాల పాలెం సెంటర్, ట్రంకు రోడ్డు మీదుగా మస్తాన్ దర్గా, పాత కూరగాయల మార్కెట్, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు సాగింది. కార్యక్రమానికి ముందుగా మినీ స్టేడియం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ వారికి, బిజెపి వారికి కేవలం పాలనలో తప్ప దోపిడీలో ఎటువంటి వ్యత్యాసం లేదన్నారు. బ్రిటిష్ వారు తమ పాలనను కొనసాగించుకునేందుకు ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి, ప్రజలను విభజించి పాలించిన తీరుగా ప్రస్తుతం దేశంలోని బిజెపి ప్రభుత్వం కూడా ప్రజల మధ్య కులాలు మతాల విద్వేషాలను రేకెత్తిస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 13 నెలల పాటు ఢిల్లీ పరిసర ప్రాంతాలలోనే కాకుండా, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సాగిన రైతాంగ ఉద్యమానికి భయపడిన మోడీ ప్రభుత్వం మూడు నెలల చట్టాలను రద్దు చేస్తున్నట్లు, రైతాంగ డిమాండ్లను ఆమోదిస్తున్నట్టు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. మూడు నెలల వ్యవసాయ చట్టాలను రద్దు చేయకుండా, వాటి స్థానంలో మార్కెటింగ్ చట్టం లను దొడ్డి దారిన తీసుకువచ్చి రైతన్న కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. దేశంలో 60 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని, అటువంటి ప్రజల సమస్యల కన్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ లకు దేశ సంపదను దోచిపెట్టటమే ధ్యేయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులను, ఆదేశిక సూత్రాలను తుంగలో తొక్కుతూ దేశాన్ని విభజించే మతోన్మాత పాలన సాగిస్తున్న బిజెపి ఏ విధంగా దేశభక్తి పార్టీ అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశాన్ని పాలించే నైతిక హక్కు బిజెపికి లేదన్నారు. రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపిని ఇంటికి పంపేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రైతాంగాన్ని తమ పొలాలలోని కూలీలుగా మార్చి, కార్పొరేట్ శక్తుల వద్ద బానిసలుగా మార్చే కుతంత్రంలో భాగంగానే బిజెపి మార్కెటింగ్ చట్టం, సహకార చట్టములలో మార్పులు తెచ్చి అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తం కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు తీసుకురావటమే లక్ష్యంగా బిజెపి కొత్త చట్టాలను అమలు చేసేందుకు సిద్ధమవుతుందన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల, ప్రజా సమస్యల పట్ల కేంద్రంలోని బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ బిజెపి ప్రజా పాలనకు వ్యతిరేకంగా అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడుతూ, వారి మనుగడకే అడ్డుగా నిలుస్తున్న అక్రమ మైనింగ్ కు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. వీటివల్ల కార్మికులు కనీసం సంఘం పెట్టుకునే హక్కును కూడా కోల్పోతున్నారు. ఏఐఎఫ్టీయు జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే సంఘం పెట్టుకొని, యాజమాన్యాలతో తమ సమస్యలను చెప్పుకొని పోరాడి సాధించుకునే హక్కును కార్మికులు నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కోల్పోయారు అన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోదూరి నాంచార్లు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. రూ.140 లక్షల కోట్లు కార్పొరేట్ శక్తుల బకాయిలను రద్దు చేసిన కేంద్రం, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం సుభిక్షంగా ఉన్నప్పుడే వ్యవసాయ కార్మికులు కూడా ఆనందంగా ఉంటారన్నారు. కానీ నేడు దేశంలో ఆ పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి చూపుతున్న ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచడమే కాకుండా, కూలి రేట్లు పెంచాలని, పట్టణ ప్రాంత పేదలకు పథకం వర్తించేలా విస్తరించాలని కోరారు. కే ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి జార్జ్ మాట్లాడుతూ పేదల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన చూపు ఉందన్నారు. కార్పొరేట్ శక్తుల లక్షల కోట్లు బకాయిలు రద్దు చేస్తున్న కేంద్రం పేదల రుణాలను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. పించర్ల సంఘం నాయకుడు శేషయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలతోపాటు పించర్ల ను కూడా మోసం చేస్తుందన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యమంలో తాము భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు. ర్యాలీ ముగింపు ఉపన్యాసాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు ఎస్డి సర్దార్, సలార్, ఏఐటీయూసీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు పద్మ, చొప్పర జాలన్న, చొప్పర సాగర్, పరిటాల కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరి జయంతి బాబు, పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, భీమవరపు సుబ్బారావు, పిన్నిక శ్రీను, దాసరి సుందరం, వేజెండ్ల శివరాం, దాసరి అంకయ్య, కొంపర్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ 190 మోటర్ బైకులు, 10 ట్రాక్టర్లు, పది ఆటోలతో భారీగా సాగింది.

## కుంచేపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కుంచేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర





ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), వరికుంట్ల దేవిడ్, వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ,పేరం గోవిందరెడ్డి, బలరాంరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**
పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన సందర్భంగా మార్టూరులోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి , యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్‌లు ఆయనను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశిష్ట సేవా పురస్కారం అందుకున్న హౌసింగ్ ఏఈ సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జనవరి 26)**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన తిరుపతి జిల్లా పరిధిలోని ప్రభుత్వ అధికారులకు విశిష్ట సేవా పురస్కారాలు అందించారు అందులో భాగంగా తడ సూళ్లూరుపేట మండలాలో హౌసింగ్ ఏఈగా పనిచేస్తూ హౌసింగ్ డిపార్ట్మెంట్లో ఉత్తమ సేవలు అందించిన హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)
మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వి లావణ్య ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 1947 లో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధాశక్తితో భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించి 1950 సంవత్సరంలో పూర్తిగా అస్తగతం చేసుకున్నందుకు గాను ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడానికి చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం జాతీయ జెండాను ఎవరు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి లావణ్య, డిటి, సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు ఆఫీస్ సిబ్బంది, సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**
బిజెపి జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెగ్గెమ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ.యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు దేశవ్యాప్తంగా వాడవాడలో 76వ గణతంత్ర దినోత్సవం జరుగుతుందని, 1950లో ఇదే రోజున మన భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చిందని, డాక్టర్ అంబేద్కర్ అణగారిన వర్గాలజీవన విధానం మారాలని ఎన్నో విధాలుగా ఆలోచించి రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. మాజీ అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కాగలిగాడు అంటే బీఆర్ అంబేద్కర్ రాజ్యంగమే కారణమని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గెమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 1950 జనవరి 26 గణ తంత్ర రాజ్యాంగము ఏర్పడక ముందు ఆంగ్లేయుల చట్ట పాలన ఉన్నదని. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్‌కు విలువ ఇచ్చి. ఆయన పెరుమీద పంచతీర్థాలు నెలకొల్పారన్నారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా గణ తంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయపాటి అజయ్ కుమార్, పి.మోజి, పి.లక్ష్మన్, ఐ. సీతారామయ్య, పి. తిరుమల, డి.శ్రీనివాసరావు, పి.దామోదర్, ఆర్.నాగేంద్ర యాదవ్, కె.రవి యాదవ్, కటారి సుధాకర్ కాటా రాధాకృష్ణమూర్తి, గుట్టం సత్యనారాయణ, వీర బ్రహ్మాచారీ, సురేష్, అల్లరి రామయ్య, రాజేష్ వర్మ, అనిల్, కావూరి వాసు, కోలా వాసు, రమేష్, వెంకటేష్, నారాయణరెడ్డి, వెంకట రామిరెడ్డి, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఖ్యాతిపెంచిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి, హీరో నందమూరి బాలకృష్ణ



### ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 26)**
దేశ అత్యుతున్న పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్‌కు ఎంపిక కావడం ద్వారా డాక్టర్ డి నాగేశ్వర్‌రెడ్డి, హీరో ప్రజాజీవితంలో తనదైన ముద్రవేస్తున్న నందమూరి బాలకృష్ణ తెలుగుజాతి ఖ్యాతిని మరింత పెంచారవు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జీర్ణకోశ వ్యాధుల నిపుణుడిగా ప్రపంచవ్యాప్తంగా డాక్టర్ నాగేశ్వరరెడ్డి ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు. పద్మ పురస్కారాలకు ఎంపికైన నాగేశ్వరరెడ్డి, నందమూరి బాలకృష్ణ, మందకృష్ణ మాదిగతో పాటు మిగిలిన తెలుగువారికి ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. 1974లో తాతమ్మ కల చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన హీరో బాలకృష్ణ 50 ఏళ్ల నట ప్రస్థానం పూర్తి చేసుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. నందమూరి అందగాడిగా, మువ్వగోపాలుడిగా అబాలగోపాలాన్ని ఆకట్టుకుంటూ పోషించిన ప్రతి పాత్రకు జీవం పోసిన పరిపూర్ణ నటుడిగా బాలకృష్ణ కోట్లాదిమంది అభిమానుల్ని సొంతం చేసుకున్నారని, కళామతల్లి సేవతో పాటు బసవతారంక క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా సేవలందిస్తున్న బాలకృష్ణ క్యాన్సర్ బాధిత కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారన్నారు. ఆయన కృషి కారణంగానే ఈ రోజులు బసవతారకం ఆస్పత్రి తెలుగు రాష్ట్రాల్లోనే క్యాన్సర్ బాధితులకు పెద్దదిక్కుగా నిలిచి అందరి ప్రశంసలు, ఆశీస్సులు అందుకుం టోందన్నారు. మరోవైపు హిందూపురం నుంచి 3 సార్లు వరసగా ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ రాజకీయరంగంలో అజాతశత్రువుగా నిలిచారని, ఆ ప్రాంతం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదేసమయంలో డా.నాగేశ్వరరెడ్డి లాంటి వ్యక్తి తెలుగువాడు, ఆంధ్రప్రదేశ్ వాసి కావడం మనందరికీ గర్వకారణంగా పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ సంస్థ ఛైర్మన్‌గా ప్రజారోగ్యరంగంలో చేస్తున్న కృషికి పద్మవిభూషణ్ గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా అనిపిస్తోందన్నారు. విశాఖలో జన్మించి, కర్నూలులో వైద్య విద్య పూర్తి చేసిన ఆయన 1995లో భారత వైద్య మండలి నుంచి బీసీ రాయ్ అవార్డు మొదలు 2002లో పద్మ శ్రీ, 2016లో పద్మభూషణ్, ఇప్పుడు పద్మవిభూషణ్ , ఈరోజు ప్రపంచం మొత్తం అబ్బురపోయే స్థాయి ఉదరకోశ వ్యాధుల వైద్య నిపుణుడిగా నిలిచారన్నారు. అలానే పద్మ శ్రీ అందుకున్న ప్రజాఉద్యమకారుడు మందకృష్ణ మాదిగతో తనకు ప్రత్యేక అను బంధం ఉందని గుర్తు చేసుకున్నారు చీఫ్‌విప్ జీవీ. కేవలం 14మంది యువకులతో ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామం నుంచి మొదలు పెట్టి మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి – ఎమ్మార్పీఎస్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు, గౌరవం తెచ్చిన పోరాట యోధుడికి ఇంతకాలానికి సముచిత పురస్కారం లభించినందుకు సంతోషంగా ఉందన్నారు. మొత్తంగా తెలుగురాష్ట్రాల నుంచి ఏడు గురికి పద్మపురస్కారాలు రావడం, అందులో అయిదుగురు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉండడం మరింత ఆనందం కలిగిస్తోందని, ఈ అవకాశం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పి ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ టి వెంకటేశ్వర్లును పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

## ప్రశంసాపత్రం అందుకున్న బల్లికురవ ఎస్ఐ జీవీ చౌదరి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 26)



గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ చేతుల మీదుగా ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బల్లికురవ ఎస్ఐ జివి చౌదరి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, మండల ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్న

### బ్రిలియంట్ సంస్థ డైరెక్టర్ అఖిల్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా తనయుడు బ్రిలియంట్ సంస్థ డైరెక్టర్ అఖిల్ ఈ అవార్డుని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ చేతుల మీదుగా అందుకున్నారు, కంప్యూటర్ శిక్షణ విద్యారంగంలో అందించిన సేవలకు ఈ అవార్డు లభించింది.

## అలగాయపాలెం యూపీ స్కూల్లో గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)



మండల పరిధిలోని అలగాయపాలెం యు పి స్కూల్లో ఆదివారం రోజున ప్రధానోపాధ్యాయుడు కె.వి రవి కిరణ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన ఉలవపాడు కరెంటు ఏఈ పి .శ్రీనివాసులు



చేతుల మీదగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు స్వీట్స్, మరియు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ చైర్మన్ గుమ్మడి సుల్తానమ్మ, వైస్ చైర్మన్. ప్రళయకారి తిరుపతమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ కోమట్ల మహేష్‌రెడ్డి, టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను,కోమట్ల శ్రీనివాసులు, పిల్లేటి వెంకటరామిరెడ్డి, కార్యకర్తలు హాజరయ్యారు.

## జెఎంబి చర్చిలో గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)



76 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జేఎంబి చర్చ్ రాఘవయ్య మార్టిన్ మెమోరియల్ హాలు నందు సీనియర్ పాస్టర్ డాక్టర్ కె ప్రసాద్ రావు ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం దైవ సందేశాన్ని అందించారు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంఘములోని బీద స్త్రీలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెఎంబి చర్చి



సంఘ చైర్మన్ రెవరెండ్ ఎం రానా విజయరావ్, పి. జెరూష, రవికుమార్. సీనియర్ పాస్టర్ జయంబి చర్చ్ పాస్టర్ డాక్టర్ కే ప్రసాద్ రావు ,పాస్టర్ డాక్టర్ రంజిత్ కుమార్, జెఎంబి చర్చ్ స్టాండింగ్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శర్మ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

ఒంగోలులోని సి ఎస్ ఆర్ శర్మ కళాశాలలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శర్మ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు డాక్టర్ గంజాం శ్రీనివాస మూర్తి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కరవది రాఘవరావు ముఖ్య అతిథిగా, ట్రెజరర్ ఓరుగంటి నరసింహశాస్త్రి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. పాలకవర్గ సభ్యులు వై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. దేశాభివృద్ధికి యువత పాటుబడాలని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించిన క్విజ్ పోటీలలో సిఎస్ఆర్ శర్మ కళాశాల విద్యార్థులు పొన్నపూడి సురేఖ, తన్నీరు హారిక, శనగల ఉదయ్ తేజ, పర్చూరి అవినాశ్ రాయ్‌ల టీం ప్రథమ బహుమతి సాధించి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఇఓ ఏ కిరణ్ కుమార్‌ల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలన నియంత్రణ అంశం పై జరిగిన పోటీలో ప్రథమ బహుమతి సాధించిన పి ఆకాంక్ష, ద్వితీయ బహుమతి విజేత కే అబ్రహం లింకన్, తృతీయ బహుమతి విజేత సురేఖలను వక్తలు అభినందించారు. క్విజ్, వ్యాసరచన, ముగ్గుల పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించారు. విద్యార్థులు పోటీలలో బహుమతులు సాధించేలా వారికి మార్గ దర్శకత్వం వహించిన ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రిని అభినందించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె మనోజ్ఞ కుమార్ కార్య క్రమానికి హాజరైన వారి చేత ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయించారు. సిఎస్ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్ వందన సమర్పణ చేశారు. శర్మ కళాశాల, సిఎస్ఆర్ శర్మ విద్యాలయ ఉపాధ్యాయులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 26)

ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనూక్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. మన దేశం యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో అగ్రరాజ్యంగా నిలిచింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలి. ఈ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ద్వారా యావత్ ప్రపంచానికి మన దేశం ఒక చుక్కనిల నిలుస్తుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు అని ఆయన అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పల్లపోతు రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పునాది పైనే మన దేశం ప్రజాస్వామ్యక విలువలను రూపదిద్దుకుంది . ఈ విలువల నుంచే మన దేశం సరికొత్త దిశా దశను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతుంది. జనవరి 26న ప్రతి భారతీయుడు హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉంది ఎందుకంటే ఇది మన రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య, సార్వభౌమ దేశం యొక్క ఆకాంక్షలు, ఆదర్శాలను పొందుపరిచిన రోజు, మన రాజ్యాంగం గొప్పతనం తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గుమ్మల వెంకట్రావు మాట్లాడుతూ పాఠశాలకు ముందు భాగమున ఆర్చి ఏర్పాటు చేస్తానని తెలిపారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, మండవ మురళి, దాత కొండపిసేశ్వరరావు గ్రంథం నరసయ్య , విద్యార్థులు పాల్గొన్నారు . అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డాక్టర్ పి. సుజాత జండా వందనం చేసి విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.







ఫొటో నెం. 18, 19, 20, 21

## మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమం









నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పాల్గొని ముందుగా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల చిత్రపటాలకు నివాళు లర్పించి జెండా వందనం చేశారు. అనంతరం మున్సిపల్ శాఖలో పనిచేసే వర్కర్స్ కి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ, రిపబ్లిక్ డే విజేతలకు బహుమతి ప్రధానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ, రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా జరిగిన ఏకపాత్రాభినయ పోటీలలో విజేతలుగా ప్రథమ బహుమతిని వాకా సంజీవరెడ్డి (హరిచంద్ర ఏకపాత్ర) ద్వితీయ బహుమతిని ధేనువకొండ సుబ్బయ్య (ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఏకపాత్ర) విజేతలుగా నిలిచారని కమిటీ సభ్యులు బేతంశెట్టి హరిబాబు, తోట రామస్వామిలు తెలియజేశారు. పట్టణ కళాకారులు అంగలకుర్తి ప్రసాద్, కనమాల రాఘవులు, చిట్టా వెంకట శివప్రసాద్, రత్తయ్య మాకా ఆంజనేయులు, దిగ్విజయ్, జాలాది మోహన్, పి వెంకట్రామయ్య, తదితరులు విజేతలను అభినందించారు.

# భీమవరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

మండల పరిధిలోని భీమవరం జడ్పీ హైస్కూల్ నందు ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రజిని కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గ్రామ పెద్దలు పాఠశాల శ్రేయోభిలాషులు చలపతి రవి వెంకట్రామరాజులు మరియు గ్రామ పెద్దలు అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు శ్రీ బండి సుబ్బారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విశిష్టత గురించి వివరించారు. అలాగే రాజ్యాంగ రచనలో భారత రాజ్యాంగ నిర్మాత, ఆధునిక భారత పితామహుడు భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ సభలో అనేకమంది ఉన్నప్పటికీ రాజ్యాంగ రచన భారం మొత్తాన్ని డాక్టర్ బాబాసాహెబ్ మోసారని ఆయన కృషివల్లే ప్రపంచంలో అత్యంత ప్రత్యేకమైన భారత సామాజిక వ్యవస్థ కు అనుకూలమైన సర్వ మానవ సమానత్వాన్ని ప్రబోధించే నిర్దేశించే రాజ్యాంగ ము భారతదేశానికి అందించబడి, ప్రపంచ దేశాల్లో స్థిరమైన అభివృద్ధి పదంలో భారతదేశం నడవడానికి భారత రాజ్యాంగం దిశా నిర్దేశాన్ని కల్పిస్తున్నదని ఈ సందర్భంగా వక్తలు విద్యార్థులకు ఉద్బోధించారు.ఇంత గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ప్రపంచ మేధావి జ్ఞాన జ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఈ దేశం మునగడ సాగించినంత కాలం రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం ఆటల పోటీలు,వ్యాసరచన పోటీలలో గెలిచిన విజేతలకు హెచ్ఎం గారు మరియు పెద్దలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఏ2, ఎస్ఏ 1పరీక్షలలో సైన్స్ సబ్జెక్టు లో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు పొం దిన విద్యార్థులకు, రాజ్యాంగ పీఠిక రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సైన్సు ఉపాధ్యాయుడు మేడికొండ భాస్కరరావు ప్రత్యేకమైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నారని, మంచి ఫలితాలను రాబడుతున్న హెడ్మాస్టర్ బండి సుబ్బారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ ,ప్రసాద్, హేమలత మేడం చిట్టిబాబు , సిబ్బంది హనుమంతరావు, బుజ్జి శైలజ, గ్రామస్తులు పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.







# బోర్డు స్కూల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 26)
స్థానిక బోర్డు స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అంతరం విద్యార్థుల ఆటలు,ఆలపించిన గీతాలాపనలు, నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, దాత కనుమర్లపూడి, మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పలు రకాల ఖరీదైన బహుమతులను పంపిణీ చేశారు.వక్తలు తమ స్ఫూర్తి వచనాలతో దేశభక్తిని చాటుతూ గణతంత్ర లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జేవివి కార్యదర్శి దేవిరెడ్డి నాగేంద్రుడు, పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యక్షురాలు సాకం ధనలక్ష్మి, ఉపాధ్యాయురాలు ఖుర్షీద్ తమీన్, ఐఈఆర్పి అరుణ్ కుమార్ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో 76వ గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
గ్రంథాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని తెలియజేసారు. అనంతరం కార్యదర్శి చేతుల మీదుగా ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన శ్రీధర్ రెడ్డి, గ్రంథ పాలకులు, శాఖా గ్రంథాలయం,రాచర్ల జి. శాంసన్ , జూనియర్ సహాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యాలయం వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి దుశ్శాలువాతో సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, డి సందీప్, యస్ అనిల్ బాబు, యం శివకుమారి, వై మృదుల్ కుమార్, టి గోవిందమ్మ, పాఠకులు పి పేరయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ స్వాతంత్ర స్ఫూర్తిగా గణతంత్ర సంబరాలు

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 26)
సామాజిక, ఆర్థిక అసమానతలు నేడు మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటని, దీన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని, పేదరికం, ఆరోగ్య సంరక్షణలో అసమానతలు ఇప్పటికీ ఉన్నాయని, ఈ అంతరాలను తగ్గించడం, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరేలా చేయడం మన సమిష్టి బాధ్యతని, భారతదేశాన్ని అత్యుత్తమ దేశంగా నిర్మించేందుకు మన వంతు కృషి చేయాలని ఎమ్మార్వో కిరణ్, ఎంఈఓలు మాల్యాద్రి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంఈఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం స్వేచ్ఛతో పాటుగా భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నం పెట్టే రైతన్నలకు, సాంకేతికంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజతలు తెలియజేద్దామని, సమాజ నిర్మాణానికి మనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్సీసీ విద్యార్థులు నిర్వహించిన కావాతు అందరినీ ఆకట్టుకుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ విశేషాలను విద్యార్థులకు వివరించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.







# జాయింట్ సెక్రటరీ కె అజయ్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జనవరి 26)
తిరుపతిలోని ఫోరమ్ ఫార్ ఆర్టీఐ జోనల్ శాఖ కార్యాలయంలో నేషనల్ జాయింట్ సెక్రటరీ కె అజయ్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పలువురు సభ్యుల ఉపన్యాసాలతో ఘనంగా నిర్వహించారు.ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ 1950, జనవరి 26 వ తేదిన మన దేశం సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు కాబట్టి, ప్రతి సంవత్సరము జనవరి 26న రిపబ్లిక్ డే ను జాతీయ పండుగగా మన భారతీయులు అందరమూ జరుపుకుంటున్నాము అని తెలిపారు.ఈ సందర్భంగా అందరూ తమ హక్కులను, విధులను బాధ్యతతో నిర్వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటూ దేశ అభివృద్ధికి దోహద పడాలని అజయ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంల్లో రాష్ట్ర అధ్యక్షులు న్.రేవతి, జిల్లా అధ్యక్షలు ప్రశాంత్, స్పోక్స్ పర్సన్ కరాటే చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ వెంకట్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ జీ. సూర్య కుమారి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రాయల్,టౌన్ అధ్యక్షులు ఆంజనేయులు,నగరి నియోజకవర్గం అధ్యక్షులు జయలక్ష్మి,ఎఫ్ ర్ టీ ఐ తిరుపతి పట్టణ కమిటీ మెంబర్లు లతమ్మ, సుబ్రమణ్యం,రామచంద్ర, వేణుగోపాల్ , ఆక్టివ్ మెంబెర్స్ మధు, రాణి, యగుంధర్, రవికుమార్, తదితర కార్యవర్గం పాల్గొన్నారు.

# పాత తరం కాంగ్రెస్ నేతలతో జాతీయ జెండా ఆవిష్కరణ

### ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పాత తరం కాంగ్రెస్ పార్టీ నాయకులు తాతా శ్రీనివాస్ రావు, షేక్ రసూల్ చేతుల మీదగా జాతీయ జెండాను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆవిష్కరింపజేశారు. జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ విశిష్టతను గూర్చి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ఒంగోలు నియోజక సమన్వయకర్త బి.ఆర్ గౌస్ , సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజష్ రాజ్ ,తదితర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో ఉద్దండి మల్లికార్జున్ రావు, ఉంగరాల శ్రీనివాస రావు, సుదర్శనవి, బొడ్డు సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు, తెలకపల్లి బుజ్జి, గిడియన్, సుధీర్ వర్మ, ఇమని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బిఆర్ గౌస్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ఉంగరాల శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# పొగళ్ల ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం

### రూ.25,000లు బాధిత కుటుంబానికి అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
ఈ నెల 15వ తేదిన గుండెపోటుతో మరణించిన 3 దశాబ్దాలా దళిత ఉద్యమ నాయకుడు, భీమ్ భారత్ వ్యవస్థాపక అధ్యక్షులు పొగళ్ల ప్రకాష్ అకాల మరణ వార్తను సామాజిక మధ్యమాల్లో చూసి, పొగళ్ల ప్రకాష్‌కు సన్నిహితుడు, సహఉద్యమకారుడు ,నాయవాది వెలిచర్ల దుర్గా ప్రసాద్ ద్వారా ప్రకాష్ మరణం గురించి, అతని పిల్లలు, కుటుంబం ఆర్థిక పరిస్థితులు గురించి విచారించగా ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్ళు చేసాడని,అతని కుమారుడి చదువు పూర్తి కాలేదని తెలుసుకొని ఈ నెల 25వ తేదీ పొగాళ్ల ప్రకాష్ స్వగ్రామమైన దోకిపర్రు గ్రామంలో జరిగిన పొగళ్ల ప్రకాష్ సంస్మరణ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పాల్గొన్నారు. పొగళ్ల ప్రకాష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మరణించిన దళిత నాయకుడు పొగళ్ల ప్రకాష్ కుమారుడు పొగళ్ల రాజ్ కుమార్‌కు అతని చదువు కొనసాగింపు కోసం రూ.25,000ను నీలం నాగేంద్రరావు సామాజిక బాధ్యతగా అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దుర్గా ప్రసాద్, ఉప్పలపాటి మునయ్య, వేముల విజయ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ సేవకుడు కృష్ణారావుకు ప్రశంశలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 26)
మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావుకు ఉత్తమ సామాజిక సేవకు గానూ ప్రశంసా పత్రం లభించింది. కృష్ణారావు సేవలను గుర్తించిన ప్రభుత్వం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేసింది. ఆదివారం జిల్లా పోలీసు ప్రాంగణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ల చేతుల మీదుగా కృష్ణారావు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో తాను చేసిన సేవలను గుర్తించి, తనను ప్రశంసా పత్రంతో అభినందించిన జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సేవలకు మరింత సమయం కేటాయించి ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటానని తెలిపారు. కాగా బీజేపీ నాయకులు కృష్ణారావుకు ఉత్తమ సేవా ప్రశంశా పత్రం రావడం పట్ల ఆయన మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)
పొదిలి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం కరిమూన్ బీబీ, ఎస్ఎంసి సభ్యులు ఎండి గౌస్, ముల్లా రబ్బానీ, టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తహశీల్దార్ జె ప్రభాకర్‌రావుకు ఉత్తమ సేవా పురస్కారం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 26)
బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అందులో భాగంగా చిన్నగంజాం తహశీల్దార్ జె ప్రభాకర్‌రావుకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.



# జిల్లా అంతటా ఘనంగా గణతంత్ర వేడుకలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 26)
శ్రీ పొట్టి శ్రీరాములు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ కార్యాలయాలను అలంకరింపజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కృష్ణ కాంత్ తో పాటు జిల్లా జిల్లా అంత ఆయా కార్యాలయాలు ఉన్నతాధికారులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని విద్యాసంస్థల్లో ఆయా స్కూల్ హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్ లు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ వారు కూడా పాల్గొనడం విశేషం.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# అంబేద్కర్‌ను విస్మరించి రిపబ్లిక్ డే వేడుకలా ఆమోద దినోత్సవం నాడు అంబేద్కర్ భజన చేసి అవతరణ నాడు అవమానిస్తారా?

**– అంబేద్కర్ పట్ల బీజేపీ, తెలుగుదేశం మనువాద ఓట్ల ప్రేమ – దళిత నేత నీలం నాగేంద్ర రావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను విస్మరించి రిపబ్లిక్ డే వేడుకలు జరపటం మోడీ ,చంద్రబాబుల మనువాదానికి నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు భారత దేశవ్యాప్తంగా జరుగుతూ అంబేద్కర్ ఫోటో లేకుండా అంబేద్కర్ పేరు ప్రస్తావిం చకుండా అంబేద్కర్‌కు నివాళి లేకుండా జరపటం మనువాద పాలకుల అంబేద్కర్ పట్ల చూపిస్తున్న అంటరాని ప్రేమకు నిదర్శనం అన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ఆయా దేశాల రాజ్యాంగాలలో ఉత్తమమైన సారాంశాలను భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. రెండు సంవత్సరాల, 11 నెలల 18 రోజులు పాటు ప్రపంచ దేశాల్లో అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ మాత్రమే అన్నారు. డిగ్రీ విద్యా అర్హత ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు కల్పించాలని నెహ్రూ , మరియు పొన్ను కట్టే వారికి మాత్రమే ఓటు హక్కు ఉండాలని గాంధీ, భూములు ఉన్నవారికి మాత్రమే సర్దార్ వల్లభాయ్ పటేల్ భావించారన్నారు కానీ కులమత , ఆడ మగ తేడా లేకుండా 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించిన భారతదేశ ప్రజాస్వామ్య హితామహుడు అంబేద్కర్ మాత్రమే అన్నారు. రూపాయి విలువపై అధ్యయనం చేసి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసిన ఆర్థిక నిపుణుడు అంబేద్కర్ అన్నారు. వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్న మనస్మృతి స్థానంలో మానవ హక్కులతో కూడిన రాజ్యాంగాన్ని భారతదేశంలో



ప్రవేశపెట్టిన మానవతా మూర్తి అంబేద్కర్ అన్నారు. భారత దేశంలో సైనిక తిరుగుబాటు రాకుండా పాలకులు నియంతలుగా మారకుండా ప్రజాస్వామ్య హక్కులని పరిరక్షించడానికి రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అనేక చట్టాలు చేశారన్నారు. వేలాది కులాలు మతాలు, ప్రాంతాలు,భాషలు తో కూడిన భారతదేశంలో నది జిల్లాలు ప్రాంతీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కోసం అనేక చట్టాలను రూపొందించిన రాజ్యాంగ దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. మహిళలందరికీ విద్యాహక్కు, ఆస్తి హక్కు, ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ అన్నారు. 1949 నవంబర్ 26న అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అప్పటి ప్రధాని నెహ్రూ బృందానికి అందజేశారు అన్నారు. సరిగ్గా రెండు నెలల తర్వాత 1950 జనవరి 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు. ఆ రోజునే రిపబ్లిక్ డే లేదా గణతంత్ర దినోత్సవం అని పిలుస్తున్నామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు వేదికలైనా పార్లమెంటు, అసెంబ్లీలలో అంబేద్కర్ విగ్రహాలు, ఫోటోలు కూడా పెట్టలేదన్నారు. అంబేద్కర్ పట్ల అన్ని అగ్రకుల రాజకీయ పార్టీలు అంటరానితనం పాటించారు అన్నారు. దళితుల ఆందోళనతోనే పార్లమెంట్లో అంబేద్కర్ విగ్రహాలు పెట్టారు అన్నారు. భారత దేశ కేంద్ర న్యాయశాఖ మంత్రి మరియు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటోలు కోర్టుల్లో, పోలీస్‌స్టేషన్‌లో పెట్టకపోవడం అగ్రకుల పాలకుల మనువాదానికి మరో నిదర్శనం అన్నారు. రిపబ్లిక్ డే ని అంబేద్కర్ డే గా జరపాలన్నా దళితుల ఆందోళనతో 2015 నుంచి ప్రధాన మోడీ నవంబర్ 26ను అధికారికంగా దేశవ్యాప్తంగా అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం గా జరుపుతున్నారు. కానీ అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 న మాత్రం అంబేద్కర్ ఫోటో లేకుండా భారతమాత ,గాంధీ ఫోటోలతో జరుపుతున్నారన్నారు. రిపబ్లిక్ డేకి లేని భారత మాత కి 1948 జనవరి 30న మరణించిన గాంధీకి సంబంధం ఏంది అన్నారు. స్వాతంత్ర దినం ఆగస్టు 15న గాంధీని గౌరవించినట్లే రిపబ్లిక్ డే రోజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కూడా గౌరవిస్తూ, అంబేద్కర్ ఫోటోలతో అంబేద్కర్‌ను స్మరిస్తూ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పిస్తూ అంబేద్కర్ రిపబ్లిక్ డే జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు

## పావురాళ్లు ఎగురవేసిన సీఐ మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 26)

కంభం పట్టణంలోని సీఐ కార్యాలయంలో సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కార్యాలయంలో ముందుగా జెండా ఆవిష్కరణ చేసి, జండా వందనం చేశారు. చిన్నారులకు గణతంత్ర దినోత్సవం గురించి సీఐ వివరించారు. అనంతరం సీఐ మల్లికార్జున పావురాళ్లను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ గర్ల్స్ కాలేజీలో గణతంత్ర వేడుకలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 26)

ఒంగోలు లాయర్ పేటలోని నారాయణ గర్ల్స్ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత జెండా ఆవిష్కరించారు. ఎంతోమంది త్యాగ ఫలంగా ఆవిర్భవించిన మన దేశ కీర్తి ప్రతిష్టలు మరింత ఇనుమడింప చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరునికి ఉందని, అందరూ దాన్ని గుర్తు పెట్టుకొని ఎవరి బాధ్యత వాళ్ళు నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను, సమరయోధుల త్యాగనిరతి, రాజ్యాంగము యొక్క ప్రాధాన్యతను వివరి ంచారు. వివిధ పోటీలలో వకృత్వం,క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందించారు. దేశభక్తి గీతాలాపన, నృత్యాలతో కార్యక్రమము కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ విద్యుల్లత, ఎన్‌ఎస్ఎస్ విభాగాధిపతులు శ్రీనివాసరావు, సుధారాణి, ఐకిఎస్సి కోఆర్డినేటర్ కుసుమ కుమారి, డాక్టర్ ఏం శ్రీనివాసులు రెడ్డి, యామిని అమ్మాజీ, సురేష్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ గణతంత్ర వేడుకలు, సాంస్కృతి కార్యక్రమలను విజయవంతం చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో క్యాష్ రివార్డ్ ప్రైజులు ఇవ్వడం జరిగింది.

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 26)



హనుమంతునిపాడు తహశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి తహసిల్దార్ కే కిషోర్ కుమార్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని ఆయన తెలియజేశారు.దేశ అభివృద్ధిని కాంక్షించి, స్వాతంత్ర్య సమ ప్రార్థన కోసం కృషిచేసిన మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్స్ పంచారు.

## విద్యుత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

మండల కేంద్రమైన ఉలవపాడు కరెంట్ ఆఫీస్ వద్ద ఆదివారం ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడు కరెంటు ఆఫీస్ వద్ద జాతీయ జెండాను పువ్వాడి శ్రీనివాసులు, ఏఈ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవ అందించినందుకు ఆర్‌వీ జాలరావు, ఎల్ఎం, కృష్ణ సాయి జెఎల్‌యం, కె చంద్రమౌళి జెఎల్ఎం లకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.

## శ్రీ సాయి పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి పాఠశాల నందు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కె.వి వెంకట శేషమ్మ మాట్లాడుతూ. 1947 సంవత్సరంలో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధాశక్తితో భారతదేశన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించి 1950 సంవత్సరంలో పూర్తిగా అస్తగతం చేసుకున్నందుకు గాను, ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో ఉండే "మన రాజ్యాంగం" పాఠం ద్వారా ఉపాధ్యాయులు మరింత లోతుగా బోధించి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎల్. మౌనిక, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన నేలపాటి బ్రహ్మయ్య చౌదరి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 26)

హైదరాబాద్ ప్రముఖ సినీ నటుడు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా చైర్మన్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి హైదరాబాద్ బాలకృష్ణ నివాసంలో ఆయనను కలసి ఘనంగా సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలపాటి బ్రహ్మయ్య చౌదరి మాట్లాడుతూ తన అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం తనకు, బాలయ్య అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో నందమూరి బాలకృష్ణ మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని నేలపాటి బ్రహ్మయ్య చౌదరి ఆకాంక్షించారు.



## బ్రిలియంట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

బ్రిలియంట్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా బాష జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ఫలమే నేటి ఈ స్వాతంత్ర్య భారతావని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ ఎండీ డాక్టర్ షేక్ తహూరా మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల అందరూ నిబద్ధతతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా 50 మంది పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్స్ బ్రిలియంట్ సంస్థ నుండి ఇస్తున్నట్లు తెలియజేసారు. శిక్షణ తీసుకోదలిచిన వారు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య, గాన కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కోర్సు కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆఖిల్, రాఘవ, శ్రీలక్ష్మి, బ్రిలియంట్ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాంబశివరావుకి జన్మదిన శుభాకాంక్షలు

**రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 26)



బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు నడుస్తున్న నాయకుడు ఏలూరి సాంబశివరావు అని, ప్రజలు ఎంతో అభిమానించే నాయకుడు సాంబశివరావు అని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

మార్టూరులోని పర్చూరు ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో ఆదివారం ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హాజరై ఎమ్మెల్యే



ఏలూరి సాంబశివరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిండు, నూరేళ్ళు ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

# శివశక్తి సేవలు రూ.వందల కోట్లకు విస్తరించాలన్నదే జీవితాశయం



## శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన
## ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 26)

తమ కుటుంబ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ సేవలు రూ.వందల కోట్లకు విస్తరించాలన్నదే తన జీవితాశయమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. దీని ద్వారా పేదలకు, అవసరంలో ఉన్నవారికి మరింత సేవ చేసే అవకాశం తనకు కల్పించమనే ఎప్పుడూ భగవంతుడిగా కోరుతుంటానన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆస్పత్రి గుంటూరు వారి సౌజన్యంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 1218 మంది ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 608మందికి కంటి శస్త్ర చికిత్స అవసరంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన వారందరికీ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలా ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఉద్యోగ మేళాలతో యువతకు అండగా నిలుస్తామన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా సేవచేయడానికి, ప్రభుత్వ చీఫ్ విప్‌గా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మంచి వ్యక్తి అని, అందరి సహకారంతోఐదేళ్లలో వినుకొండ పట్టణం, నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, పల్నాడు ప్రాంతంలో ఇంటింటికీ మంచినీటి అందించడానికి శక్తివంచన లేకుండా కష్టపడతానని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకుంటామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ త్వరలోనే కొత్త పింఛన్లు, భవిష్యత్తులో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూడా పింఛన్లు అందిస్తామన్నారు. అర్హత కలిగిన వారికి కూడా ప్రభుత్వం ద్వారా ఎన్టీఆర్ కాలనీలు నిర్మించి ప్రజలకు ఇళ్లు ఇస్తామని, ఇళ్ల స్థలం లేనివారికి స్థలం, ఇళ్లు లేనివారికి ఇళ్లు తప్పకుండా అందజేస్తామన్నారు. రేషన్ కార్డులు లేనివారికి త్వరలోనే కొత్తగా మంజూరు చేస్తామన్నారు. నదుల అనుసంధానంతో పల్నాడు ప్రాంత ప్రజలు కూడా 2పంటలు పండించుకుంటారన్నారు. జీవీ సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి మాట్లాడుతూ ఈ సంస్థ స్థాపించాలనేది జీవీ ఆంజనేయులు ఆలోచనే అని తెలిపారు. వ్యాపార ఆదాయంలో కొంత సమాజానికి ఖర్చు పెట్టాలని ఆరోజుల్లోనే నిర్ణయించుకున్నారన్నారు. ఇనిమెళ్లలో బడికి స్థలం దానంతో మొదలైన కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని చెప్పారు. చాలాచోట్ల కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇంతకుముందు చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఇక్కడే సేవలు లభిస్తున్నాయన్నారు. శంకర కంటి ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ చేపట్టే కార్యక్రమాలు ఫిబ్రవరి నుంచి తెలియ జేస్తామ ని, కంటి వైద్య శిబిరాలతో పాటు ఇంకా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించాలని నిర్ణయించామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని గ్రహించాలన్నారు. డబ్బులిచ్చినా ఆరోగ్యాన్ని కొనుక్కోలేమన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా అధైర్యపడకుండా జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు.





# కూటమి వచ్చాకే రాష్ట్రంలో ప్రజాసామ్య, రాజ్యాంగ పాలన
# వినుకొండ తెదేపా కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

## జాతీయ పతాకం ఆవిష్కరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 26)

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాతనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పాలన నడుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత 6 నెలల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజాస్వామ్య విలువలను పెంచుతున్నారని, రాజ్యాంగ విలువలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ఏ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం గురించి చెప్పిందో అవే మనసావాచా కర్మణా కూటమి ప్రభుత్వం పాటిస్తుందన్నారు. వినుకొండ టీడీపీ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా వినుకొండ, రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు చాక్లెట్లు, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఈ గణతంత్ర దినోత్సవానికి మరో ప్రత్యేకత కూడా ఉందన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది, అమల్లోకి వచ్చి 75 ఏళ్లు నిండి 76వ సంవత్సరంలోకి అడుగు పెట్టామన్నారు. ఈ 75 ఏళ్లలో సామాజిక న్యాయం పెంపొందించడంలో రాజ్యాంగం అసమాన్య పాత్ర పోషించిందని, అందుకే ప్రపంచ మేధావులు భారత రాజ్యాంగాన్ని సామాజిక విప్లవ సాధనంగా అభివర్ణించారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాసిందని, ప్రజాస్వామ్యానికి అగౌరవం జరిగిందని, వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక అన్నీ చక్కదిద్దుతున్నామని, పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు 2047 కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించుకోవాలని, అభివృద్ధిలో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఇదే సమయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. దేశం కోసం పోరాడిన లక్షల మందిని పోరాటస్ఫూర్తిని, కృషిని కూడా మ ననం చేసుకోవాల్సిన సమయం ఇదన్నారు. మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి ఎందరో మహానుభావులు దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఆ స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నామని చెప్పారు. మనందరం హక్కులతో విధులు, పౌర బాధ్యతలు తప్పక గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# వినుకొండను చంబల్ లోయగా మార్చిన నీచ చరిత్ర బొల్లాది
# చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

వినుకొండ నియోజవర్గాన్ని ఐదేళ్లు చంబల్‌లోయగా మార్చిన నీచ చరిత్ర బొల్లా బ్రహ్మనాయుడుదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అని ధ్వజమెత్తారు. ఐదేళ్లు తప్పుడు కేసులు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలకు వినుకొండను కేరాఫ్‌గా మార్చిన వ్యక్తి ఇప్పుడు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కనిపిస్తోందంటూ చురకలు వేశారు. రషీద్ హత్య కేసు, వైకాపా వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లా శనివారం చేసిన వ్యాఖ్యలపై ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు జీవీ. బొల్లా హయాంలో ఏరోజైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడారా అని ప్రశ్నించారు. రైతులపై హత్యాయత్నం కేసులు పెట్టిన నీచ చరిత్ర మరిచిపోయారా అని మండిపడ్డారు. బొల్లా ఒక అరాచకశక్తిగా మారాడు కాబట్టే ప్రజలు ఎవర్నీ ఓడించని మెజార్టీతో ఓడించారన్నారు. నిజానికి రషీద్, జిలానీ ఇద్దరూ ఒకప్పుడు పీఎస్ ఖాన్ అనుచరులు. అనుకోకుండా వారిద్దరి గొడవవస్తే జిలానీ ఇంటిమీద పడ్డారని ఆ సమయంలో జిలానీ లేకపోతే వాళ్ల అన్న జింజానీని కిరాతకంగా కొట్టారు. ఇంట్లో సామాను ధ్వంసం చేశారు. బుల్లెట్ బండి కాల్చేశారు. ఇంతకిరాతకం చేసిన వాళ్లపై కేసులు పెట్టనీయలేదన్నారు. ఆ రోజు సరైన చర్యలు తీసుకుంటే రషీద్ చనిపోయేవాడా జిలానీ జైలుకు పోయేవాడా అని ప్రశ్నించారు. వాటి అన్నింటికీ బొల్లానే కారణం కాదా అని నిలదీశారు. పైగా నాటి జింజానీ ఇంటిపై దాడి కేసులో వాళ్లే లొంగి పోయి, ఇప్పుడు వాళ్లే ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మొత్తం 22మంది నిందితుల్లో ముందు ఇద్దరు లొంగిపోయి బెయిల్ తెచ్చుకున్నారు. తర్వాత మరో 20మంది లొంగిపోయి, నేరం అంగీకరించి, రిమాండ్‌కు పెట్టమని కోరి ఇప్పుడు ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. తప్పు చేసిన వాడు ఏ పార్టీ అయినా శిక్షించాల్సిందే అని అమయాకులు బలికాకూడదనే తానెప్పుడు ఆలోచిస్తా అన్నారు. తెలుగుదేశం పార్టీ విధానం కూడా అదే అని తెలిపారు. కేసు సజావుగా దర్యాప్తు సాగనిచ్చి ఉంటే అమాయకులు ఉంటే బయటపడేవారు కదా, అందుకు అవకాశం ఇవ్వకుండా 20మంది ఒకేసా రి ఎందుకు లొంగిపోయారో చెప్పాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రౌడీయిజం, గూండాయిజం చేసినా ఉపేక్షించే ప్రసక్తే లేదని, ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. వల్లెపు శేషమ్మ అనే మహిళను బతికుండగానే చనిపోయినట్లు రికార్డుల్లో రాసేసి పింఛను తీసేశారని, ఇది దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ఇది అన్యాయమని ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 70 ఏళ్ల వృద్ధురాలిపై అతి కిరాతకంగా మానభంగం చేస్తే ఆరోజు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాంటి బొల్లా బ్రహ్మనాయుడు అధికార పార్టీని నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అతడి హయాంలో తప్పుడు కేసులు పెట్టిన దానికి క్షమాపణ చెప్పాలని, ఎంతోమంది తెదేపా కార్యకర్తలపై కేసులు పెట్టించి అన్యాయంగా జైలులో పెట్టించారన్నారు. ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పులను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత బొల్లాపై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు, ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ల ఆస్తులను కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా ఎన్డీఏ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. గత తెదేపా హయాంలోనూ దోపిడీలను అరికట్టామని, మధ్యలో వైసీపీ పాలన వచ్చినప్పుడు బొల్లా లాంటి వ్యక్తులు ఏబీఎం ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. బొల్లా నరసరావుపేటలో ఏబీఎం ఆస్తులను అక్రమంగా ఎందుకు కొన్నారని, కారుచౌకగా ఏబీఎం ఆస్తులను కొట్టేశారని, కాదని చెప్పగలరా? అని ప్రశ్నించారు. తొలుత బొల్లా తన పేరుతో కొని తర్వాత కంపెనీ పేరుపైకి మార్చుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. క్రిస్టియన్ మైనార్టీల ఆస్తులు దోచుకున్న వ్యక్తి బొల్లా అని ఆరోపించారు. వినుకొండ ఏబీఎం ఆస్తులను కొనడానికి బొల్లా విశ్వప్రయత్నం చేశారని, కుదరకపోవడంతో బురద జల్లుతున్నారని మండిపడ్డారు. తాను ఏనాడు క్రిస్టియన్, మైనార్టీలకు చెందిన సెంటు భూమి కొనలేదన్నారు. బొల్లాకు చిత్తశుద్ధి ఉంటే నరసరావుపేటలో కొనుగోలు చేసిన భూములను వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. బొల్లా కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎదుటివారిపై బురదజల్లే కార్యక్రమం పెట్టుకున్నారని, ఎంత బురదజల్లినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. వినుకొండలో శిలువ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

మండల పరిధిలోని భీమవరం పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సర్పంచ్ మరియు గ్రామ నాయకులు సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, పొదుపు వీవోల సమక్షంలో కార్యదర్శి ఏ. అంజయ్య చేతుల మీదగా జెండా ఆవిష్కరణ జరపడం జరిగింది. ఈ





కార్యక్రమంలో గాంధీజీ, అంబేద్కర్, పింగళి వెంకయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం భీమవరం ఉప సర్పంచ్ కొత్త శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సచివాల సిబ్బందికి, పారిశుద్ధ్య సిబ్బందికి వారి పని నైపుణ్యతను మెచ్చి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిద రాజమ్మ, నీటి సంఘం ప్రెసిడెంట్ జాజుల రవి, యూనిట్ ఇంచార్జ్ చలపతి పంతులు, కోటి రెడ్డి, కె వెంకటరమరాజు, దేవండ్ల శివ గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించడం పై శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 26)

సినీ రంగంలో బాలకృష్ణ చేసిన సేవలకు మంచి గుర్తింపు రావడం అభినందనీయం అని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒకవైపు కళామ తల్లికి, మరో వైపు బసవతారకం హాస్పిటల్ ద్వారా వైద్య రంగానికి సేవ చేస్తున్న బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని కోరుతున్నానన్నారు. బాలకృష్ణతో పాటు పద్మ అవార్డులకు ఎంపికైన తెలుగు వారందరికీ తన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# విశిష్ట సేవా పురస్కారం అందుకున్న సూళ్లూరుపేట తహసీల్దార్ ఎస్‌వి నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన తిరుపతి జిల్లా పరిధిలోని ప్రభుత్వ అధికారులకు విశిష్ట సేవా పురస్కారాలు అందించారు అందులో భాగంగా సూళ్లూరుపేట మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎస్వీ నరసింహారావుకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. 1

# ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న యర్రగొండపాలెం సీఐ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 26)

యర్రగొండపాలెం సర్కిల్స్ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్‌రావు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో జరిగిన వేడుకలలో సిఐ ప్రభాకర్‌రావు ఎస్పీ దామోదర్, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించినందుకు సిఐ ప్రభాకర్ రావుకు ఉత్తమ పురస్కారం దక్కిందని ఎస్పీ దామోదర్ కొనియాడారు.



# ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

## పూర్వ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్

## 92 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

## అవోపా సేవలు పట్ల ప్రశంసలు



**(షణ్ముఖ వెలుగు, మచిలీపట్నం, జనవరి 26)**

ప్రతిభకు పేదరికం అడ్డు కాదని మచిలీపట్నం మునిసిపాలిటీ పూర్వ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ అన్నారు.మచిలీపట్నం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బుట్టాయిపేట అన్నం వీర రాఘవమ్మ రాఘవరావు కళ్యాణ మందిర్‌లో ఆదివారం ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబా ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా తత్పరులున్నారు. విద్యార్థులు వాసవి అమ్మవారి దేవాలయం సందర్శిస్తూ, అమ్మ వారి జీవిత చరిత్ర చదవాలని విజ్ఞప్తి చేశారు.సమాజ సేవలో అగ్ర భాగాన వైశ్యులు నిలుస్తారన్నారు. దేవాలయాల నిర్మాణం,ధర్మసత్రముల నిర్మాణం,ఉపకార వేతనాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాల్లో వైశ్యులు లేని కార్యక్రమం ఉండదన్నారు. పేద విద్యార్థుల కు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించే పలు సంస్థలు ఉన్నాయన్నారు. పేద విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు.అవోపా పూర్వ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ అన్నం బాల వెంకటరత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు ఉన్న దానిలో కొంతవరకు సమాజ సేవకు వినియోగించాలన్నారు ఒకరికి చేసిన సాయం మనకి తిరిగి వస్తుందన్నారు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ సిహెచ్ వెంకట రామారావు మాట్లాడుతూ నేడు ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ఉన్నత స్థానాల్లో నిలిచారన్నారు. వారి స్ఫూర్తితో నేటి యువత ప్రతిభ, నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థితిలో నిలవాలని కోరారు. జీవితంలో వారు స్థిరపడిన అనంతరం మరికొందరు పేద విద్యార్థులకు చేయూత ఇవ్వాలన్నారు. ఆవోప కార్యదర్శి నంబూరి చలపతిరావు గత సంవత్సర కాలంలో చేసిన సేవా కార్యక్రమాల నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ సిహెచ్ వెంకటరామారావు, రిటైర్డ్ బ్యాంక్ అధికారి అన్నం బాల వెంకట రత్న ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం 92 మంది విద్యార్థులకు రూ.1,20,000లు ఉపకార వేతనాలుగా పంపిణీ చేశారు. అవోపా అధ్యక్షుడు నంబూరి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, ఎస్‌జి రామారావు, కొల్లూరి రామ మోహన్‌రావు, పెసల వెంకటేశ్వర్లు, కొత్తగుండు రమేష్, కారుమూరి రాజేంద్ర ప్రసాద్, మాటూరి రామ మోహన్‌రావు, ఘంటసాల లక్ష్మణరావు, తుళ్లూరి కోదండ వరప్రసాదరావు, గార్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం అవోపా సేవల్ని వక్తలు కొనియాడారు.



# జిజిహెచ్ అన్ని రంగాల్లో ముందు ఉండాలి

## జిజిహెచ్‌లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**

జిజిహెచ్‌లో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జి జి హెచ్ ఇంచార్జి సూపరెంటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అడ్మినిస్ట్రేటర్ కె అద్దయ్య, డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, నర్సింగ్ సూపరెంటెండెట్ సంపూర్ణమ్మ, అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిజిహెచ్ సిబ్బంది, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాణ కర్తలతో రూపొందించిన పలు ప్రదర్సనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మనల్ని మనం పాలించుకునే ఒక సౌలభ్యం, స్వాధికారం లభించిన రోజు ఈ రోజు అని, నిస్వార్థ స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో జిజిహెచ్‌లోని సిబ్బంది వైద్య రంగాల్లోనూ సేవలు అందించాలని అభిలాషించారు. జిజిహెచ్ అన్ని రంగాల్లో ముందు ఉండాలని, పేషేంట్ సంతృప్తి కొలబద్దగా పని చేయాలని అయన పిలుపు నిచ్చారు. ఇటీవల వెల్నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, సూపర్ స్పెషలిటీ సేవలను ప్రారంభించామని, క్యాన్సర్ చికిత్సలు చేస్తున్నామని, నెట్, సర్జికల్ ఆంకాలజి విభాగాల్లో మంచి సర్జరీ లు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రారంభించిన బంగారు బాల్యం-కంగారు మదర్ కేర్ ప్రోగ్రామ్స్‌లో జిజిహెచ్ భాగస్వామిగా ఉందన్నారు. అడ్మినిస్ట్రేటర్ కె .అద్దయ్య మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే విషయంలో జిజిహెచ్ ముందు ఉండాలని, సుధాపాయాలు, సేవలు విషయంలో రాజీ పడకూడదని ఆయన ఉద్బోధించారు. అనంతరం సర్జరీ విభాగంలో అత్యుత్తమ సేవలు అందించిన వీరికి, సర్జికల్ ఆంకాలజి విభాగంలో సేవలు అందించిన వారికీ ప్రశంసా పత్రాలు అందచేసారు. జిజిహెచ్ పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు. బంగారు బాలోత్సవాల సందర్భగా ఏర్పాటు చేసిన పలు పోటీల్లో పాల్గొని విజేతలైన నర్సింగ్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు.



# ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**



మండల కేంద్రమైన ఉలవపాడులో ఆదివారం రోజున కృష్ణానగర్ లోని ఆర్యవైశ్యుల రామ మందిరం వద్ద ఆర్యవైశ్యుల సంఘం మండల నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్నికల అధికారిగా మువ్వల శ్రీనివాసులు, చెక్క వెంకట కేశవరావు, చెక్కా సుబ్బారాయుడు పాల్గొని నూతన కార్యవర్గ కమిటీని ఎన్నిక చేశారు. ఈ నూతన కార్యవర్గ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పోకూరి శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు బలస సురేష్ కుమార్, కార్యదర్శిగా పొన్నూరి రామాంజనేయులు, ఉప కార్యదర్శిగా దివ్యానంద్ గుప్తా, కోశాధికారిగా మేడ అర్జున్, ఉప కోశాధికారిగా వాగిచర్ల రాఘవేంద్ర కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అత్యధిక కార్యదర్శులు ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ చిత్రపటానికి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా నూతన కమిటీని ఎన్నుకున్న ఆర్యవైశ్యులకు పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా ఆపద సమయంలో మా సంఘం దృష్టికి తీసుకువస్తే వెంటనే వారికి తగు సహాయ సహకారాలు అందిస్తానని, ఎల్లవేళలా ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటానని రాబోవు రోజుల్లో మండల ఆర్యవైశ్య సంఘానికి మంచి గుర్తింపు తీసుకొస్తానని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బాపనపల్లి సుబ్రమణ్యం తెలియజేశారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలోని ఆర్యవైశ్య అందరూ కలిసికట్టుగా ఉండాలని, అందరూ కలిసికట్టుగా ఉంటే ఎలాంటి సమస్య అయినా సాధించవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సుమారు 150 మంది ఆర్యవైశ్యుల పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**



మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి గారు జెండా వందనం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించుకొంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులందరూ



భాగస్వాములు కావాలని అదే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సాయి సురేష్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ రచనా క్రమాన్ని వివరించారు. మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఎందరో అమరవీరుల త్యాగ ఫలమని వారి స్ఫూర్తితో విద్యార్థులు సమాజాభివృద్ధి పాటుపడాలని కోరారు. తర్వాత విద్యార్థులు వివిధ దేశ భక్తి గీతాలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఖైదీలు మంచి పౌరులుగా మారాలి

## జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జైలు, ఒంగోలు నందు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి జైలు అధికారులు, సిబ్బంది , ఖైదీలు అందరితో కలిసి జండా ఆవిష్కరించి జండా వందనం చేయడం జరిగింది. అనంతరం వారు ఖైదీలకు మన దేశ రాజ్యాంగ గొప్పతనం, పరిపాలనా విధానం, చట్టాలు మొదలగు వాటి గురించి వివరించి, రాజ్యాంగం రూపొందించడానికి అప్పటి నాయకులు చేసిన కృషిని గుర్తు చేసి వారికీ జేజేలు పలికారు. మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, చదువుతో ఎంతో అభివృద్ధి సాధించవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం వారు అందరికి విద్య అందుబాటులో ఉండాలని, ఏ వయసులో వారైనా చదువుకునేలా అనేక విధాలుగా ఏర్పాట్లు చేసారు, వాటిని వినియోగించుకొని ఖైదీలందరు చదువుకొని రాజ్యాంగ నియమాలను తెలుసుకొని వాటిని పాటిస్తూ మంచి దేశ పౌరులుగా మారాలని కోరుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం వారి అందజేయుచున్న రాష్ట్రపతి అవార్డు జిల్లా జైలు ఒంగోలులో చీఫ్ హెడ్ వార్డర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.అర్జున్ రావుకి వచ్చిన సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ వారు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అందించే ప్రశంసాపత్రాలు వచ్చిన కె.నాగరాజు, వార్డర్ , సీహెచ్ వెంకటేష్, ఎలక్ట్రిషియన్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఖైదీలకు, సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇచ్చి వాటి మానసిక ఆనందనికి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైళ్ళ అధికారి, ఒంగోలు వారు మొహమ్మద్ ఇర్ఫాన్, జైలు వైద్యాధికారి కేఎస్ వీఎస్ బ్రహ్మతేజ, జైలర్ ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్ ఎం.వసంత రావు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఉత్తమ అధికారిగా గోపాలుని లక్ష్మీ ప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 26)**

యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న గోపాలుని లక్ష్మీ ప్రసాద్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారీయా చేతులు మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. నిబద్ధత ,నిజాయితీ గల అధికారిగా పేరు తెచ్చుకున్న ప్రసాద్‌కి అవార్డు రావడం చాలా సంతోషకరం. గోపాలు ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కలెక్టరేట్, క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**



జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హైదర్ క్లబ్ లోనూ ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరోవైపు ప్రకాశం భవనంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ జాతీయ జెండాను



ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటయోధుల విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా సమిష్టిగా పని చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జాయింట్ కలెక్టర్ మిఠాయిలు పంచారు. ప్రకాశం భవనంలో జరిగిన కార్యక్రమంలో డిపిఓ వెంకటనాయుడు, డిఎస్ఓ పద్మశ్రీ, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొలగమూడి వెంకయ్య స్వామి మందిరంలో చండీయాగం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**

ఒంగోలులోని సంతపేట నందు గొలగమూడి వెంకయ్య స్వామి మందిరంలో గత 35 సంవత్సరాలుగా నిత్య పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఒంగోలు నియోజక వర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబం సుఖశాంతులతో సంతోషాలతో వెలుగొందాలని ఆలయ ధర్మకర్త ఆవుల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వేద పండితులతో చండీయాగం, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ పాల్గొని పూజా హారతులు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆవుల బ్రహ్మయ్య ట్రస్ట్ సభ్యులు, ఆవులు అంజయ్య, ఆవుల పూర్ణచంద్రరావు, ఆవుల కృష్ణవేణి, వెంకట సాయి, వెంకట భార్గవ్‌లు పాల్గొన్నారు.

# ప్రశంసాపత్రం అందుకున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్

## అభినందించిన కలెక్టర్, ఎస్పీ, ఎంపీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)



ఒంగోలు పోలీస్ పెరెడ్ గ్రౌండ్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ తమిం అన్సారియా జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పలువురు స్వాతంత్ర్య సమరయోధులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ కు కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ గా ఆయన చేసిన సేవలను, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఆయన్ని ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా గుర్తించి ప్రభుత్వం తరుపున అభినందనలు తెలియజేస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్తగా ప్రశంస పత్రము ను అందుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కింద జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్ ) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్ష్యాలను సాధించడంలో ఆయన ముందంజలో ఉన్నారు. ఆయన సేవలను జిల్లా ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంగా డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ తాను ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా ఎంపిక అయ్యేందుకు తనకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు,.యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి లతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు, ప్రిన్సిపాళ్ళకు, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ను ఒంగోలు ఎం.పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఎం.పి మాగుంట కార్యాలయం అధికారులు,సిబ్బంది ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు.

# ఉత్తమ అధికారులుగా తహశీల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 26)

జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు అందుకున్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న పొదిలి తాసిల్దార్ కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని పొదిలి మండల తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్ కృష్ణారెడ్డిని రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

# బేస్తవారిపేట, కంభం, అర్ధవీడు పోలీసులకు ఉత్తమ పురస్కారాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 26)

జిల్లా కేంద్రంలోని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బేస్తవారిపేట, కంభం, అర్ధవీడు మండలాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. బేస్తవారిపేట నుంచి ఎస్ శ్రీనివాసులు, కంభం నుంచి కె రమేష్, అర్ధవీడు నుంచి మహబూబ్ బాషాలు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరందరికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు.

# మార్కాపురం మండల ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులకు ప్రశంసాపత్రం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 26)

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు.



# ఆటోమొబైల్ రంగంలో డ్వాక్రా మహిళ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం ద్వారా హైడ్రోక్సీ పవర్ ఆటోమేటిక్ హెచ్‌హెచ్‌యు ఇంజిన్ డికోర్బ్నిజింగ్ మెషిన్ యూనిట్ స్థాపన మెప్మా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ద్వారా పీఎంఈజీపీ పథకం ద్వారా 11 లక్షల ఋణం పొంది 5.50 లక్షలతో హైడ్రాక్సీ పవర్ యూనిట్ మిగిలిన ఋణంతో కార్ వాష్ షెడ్ స్థాపన ,లీజ్ . హైడ్రోక్సీపవర్ యూనిట్ 30 నిమిషాలలో ఇంజన్‌కు పట్టిన కార్బన్ మొత్తం క్లీన్ చేస్తుంది. ఇంజిన్ పిక్ అప్‌ను పెంచుతుంది. మైలేజ్ పెరుగుదల లభిస్తుంది. ఇంజన్ లో శబ్దం - వైబ్రేషన్స్ తగ్గిస్తుంది. ఇంజన్ లైఫ్ పెంచుతుంది. నూతనంగా ఏర్పాటు కాబడిన ఈ మిచెన్ సేవలకు ద్విచక్ర వాహనాలకు రూ. 800లు నాలుగు చక్ర వాహనాలకు (కారు) రూ. 2500 రూపాయలు వరకు ఛార్జ్ చేయడం జరుగుందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా ఆ హెడ్‌లో ఇంజిన్ లో పేరుకుపోయిన కార్బన్ ను చాలా సులువైన పద్ధతిలో ఈ మిషన్ ద్వారా ఆ సైలెన్సర్‌లో బయటికి అది నెట్టివేస్తుంది. ఇది చాలా ఉపయోగకరమైన మిషన్ ఒంగోలులో ఏర్పాటుచేయబడిన రెండవ యూనిట్ అని ప్రొప్రయిటర్ ఎల్ కుసుమమధు తెలిపారు. పాత గుంటూరు రోడ్డు ఏ-1 ఫంక్షన్ హాల్ ఎదురుగా నెలకొల్పిన ఈ యూనిట్‌ను పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవి కుమార్ ప్రారంభించారు.

అదునాతన సాంకేతిక విశిష్టత గల మిషిన్ కొప్పోలుకి చెందిన గౌతమి డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు ఎల్. కుసుమమధు యజమానిగా ఏర్పాటు చేయడాన్ని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు టీఈ (ఎల్‌హెచ్) ఎన్ జయ కుమార్, టీఈ (హెచ్ఎన్, ఎస్ఎస్) సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు పాల్గొన్నారు.





# పైరెడ్డిపాలెంలో రెండెకరాల కంది పంట దగ్ధం




వెలుగు, పొన్నలూరు, జనవరి 26)

మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కర్ణ ఏడుకొండలురెడ్డి 7 ఎకరాలు కంది పంటను లింగోరుగుంట గ్రామం సమీపంలో వేయగా, మరో 15 రోజుల్లో కంది పంట కోతకోసే సమయం కూడా దగ్గర పడింది. రెండు రోజుల క్రితం అనగా శుక్రవారం రోజు ఉదయం సుమారు 10:30 నుండి 11:30 గంటల సమయంలో 2 ఎకరాలు కంది పంట మంటలతో చెలరేగి తగలబడింది. అదేవిధంగా తేళ్ల సాంబమ్మ నీటి పైపులు కూడా కాలిపోయాయి. ఈ నష్టానికి గల కారణం ఇంకా తెలియలేదు. బాధితులు జనసేన పార్టీ నాయకులను ఆశ్రయించారు. సంఘటన స్థలానికి ఆదివారం జనసేన పార్టీ నాయకులు వెళ్లి పరిశీలించి పూర్తి వివరాలు కనుక్కోవడం జరిగింది. బాధితులకు అండగా ఉంటూ రేపు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేయడం జరుగుతుంది, కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ అండగా ఉంటుంది అని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, కర్ణ తిరుమలరెడ్డి, గోగన చిన్నబాబు, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ఏసుబాబు, దామవరపు శంకర్, మువ్వా చిన్న పాల్గొన్నారు.

# తూర్పుకంభంపాడు పాఠశాలలో గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 26)

చేజర్ల మండలం తూర్పుకంభంపాడు గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధికారిణి విజయలలిత హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనం, ప్రాముఖ్యత గురించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా చక్కగా వివరంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గత మూడు సంవత్సరాల నుండి పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రవాసాంధ్రులు నెలకొండ మురళీధర్, పూర్వ విద్యార్థి ప్రస్తుత రీజనల్ మెడికల్ ఆఫీసర్ మల్లి పెంచలయ్య, ఉపాధ్యాయులు ఒంటేరు హరిబాబు, ముప్పసాని శ్రీనివాసులు షుమారు 80వేల రూపాయలు నగదు బహుమతులు అందించారు. ముఖ్య అతిధి ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి నేను, మా సోదరుడు ఇంకా చాలా మంది ఉన్నత స్థానంలో ఉన్నామని విద్యార్థులు బాగా చదివి మా కన్నా ఇంకనూ మంచి స్థాయిలోకి రావాలని ఆశిస్తూ అందుకు మా ప్రోత్సాహం ఎల్లపుడూ అందిస్తామని తెలియజేసారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు సీహెచ్ కృష్ణయ్య బాగా చదివి గ్రామానికి, పాఠశాలకి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్,బోధన, బోధనేతర సిబ్బంది ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలి

## జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ప్రకాశం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ ఎందరో మేధావులు, త్యాగధనులు కష్టపడి మన రాజ్యాంగాన్ని రచించారని, అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఆ రోజు నుంచి ప్రతి ఏటా మనం గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలన్నారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది నిబద్ధతతో, నిష్పక్షపాతంగా ప్రజల హక్కులను కాపాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించా లన్నారు. పోలీస్ సిబ్బంది సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవాలందించాలన్నారు. అనంతరం ఎస్పీ సిబ్బంది అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. విధి నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనపరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సురేష్ బాబు, డీపీవో ఏవో రామ్ మోహన్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిఐలు, ఆర్ఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన పరిశ్రమల ద్వారానే యువతకు ఉపాధి ఉద్యోగాల భర్తీ కోసం పోరాటలు ఉధృతం

## దేశ అభివృద్ధిలో యువతకు భాగస్వామ్యం కల్పించాలి

### జి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే దేశంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి అన్నారు. ఆదివారం నాడు స్థానిక మల్లయ్య లింగం భవన్ అఖిల భారత యువజన సమాఖ్య 16వ జిల్లా మహాసభలు సందర్భంగా ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని మాజీ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు ఆవిష్కరించారు . అనంతరం జిల్లా అధ్యక్షులు కరుణానిధి అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల మహాసభలో జి ఈశ్వరయ్య ప్రసంగిస్తూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకుండా ,విదేశాల దాగి ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తా అని చెప్పిన హామీలు గాలికి వదిలేసారని, కార్పొరేట్లకు దాసోహంగా మోడీ ప్రభుత్వం గులాంగిరి చేస్తుందని ఆరోపించారు. యువత ఉపాధి చూపించకుండా దేశంలో మత రాజకీయాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ, సామాజిక అంతరాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడంలో బిజెపి ప్రభుత్వం సఫలం అవుతుంది అని దీన్ని గమనించాలని కోరారు.

**నాడు దేశద్రోహులు - నేడు దేశభక్తులు**

దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని నాటి దేశ ద్రోహులు నేడు దేశభక్తులుగా పరిపాలన చేస్తున్నారని, అశేష త్యాగాలు ప్రాణాలు అర్పించి స్వాతంత్రం సాధించుకుంటే అసలైన స్వాతంత్రం రామ మందిరం నిర్మించిన తర్వాత వచ్చిందని చెప్పడం సిగ్గుచేటని, మాజీ ప్రధానమంత్రి వాజ్ పాయ్ కూడా ఆర్ఎస్ఎస్ అవమానించినట్లేని , దేశ స్వతంత్ర పోరాటంలో ఒక్క ఆర్ఎస్ఎస్ నాయకుడు కూడా జైలుకెళ్లలేదని, ఒకసారి చరిత్ర తెలుసుకోవాలని అండమాన్ జైల్లో ఎక్కువమంది కమ్యూనిస్టులే శిక్షలు అనుభవించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ అధినేత భగవత్ తన వ్యాఖ్యలు విరమించుకొని సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించండి**

మోడీ విధానాల వల్ల రోజురోజుకి ప్రైవేట్ రంగం పెరుగుతుందని ప్రభుత్వ రంగం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించి పేద బలహీన వర్గాలకు ఉపాధి ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అత్యంత దారుణమని, ప్రభుత్వ రంగ సంస్థల దారిన యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 10 లక్షలు ఉద్యోగాల భక్తి కోసం ఆర్ఆర్బీ నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయడంతో పాటు రైల్వేలో మౌలిక సదుపాయాలు కల్పించే ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు చూడాలని కోరారు.

**రాజధాని అమరావతి ఫ్రీ జోన్ చేయాలి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజధాని అందరికి సంబంధించిన రాజధాని అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో ఫ్రీ జోన్ చేయడం ద్వారానే 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని ఒకే చోట కేంద్రీకరణ అయితే ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగం ఉపాధి కల్పన ప్రథమ బాధ్యతతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

**ఉద్యోగాలు ఇవ్వకుంటే నిరుద్యోగ భృతి ఇవ్వండి**

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు పరిచి వేసి యువతకు ఉపాధి కల్పించలేని పక్షంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలు హాజరయ్యే నిరుద్యోగులకు ఉచిత శిక్షణ వసతి మెటీరియల్ అన్ని కూడా ఇవ్వాలని కోరారు. శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22 రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీకాకుళం నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**జిల్లా అభివృద్ధి కోసం యువత ఉద్యమించాలి**

అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు 80% ఉద్యోగాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న సాగు తాగునీరు ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆరు రామకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామంజి, పవన్ కళ్యాణ్ స్వర్ణ వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## లుంబినిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 26)




చేజర్లలోని ప్రైవేట్ పాఠశాల లుంబిని విద్యాలయంలో ఆదివారం జాతీయ జెండా ఆకారంలో ఆ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కూర్చోవడం జరిగింది. ఇది అందరినీ కనువిందు చేయడం జరిగింది. దేశనాయకుల వేషధారణలతో చిన్నారులు అలరించారు.క్రీడా పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవం గూర్చి గొప్పగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. అందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 26)

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బి చేర్లోపల్లి గ్రామంలో ఎంపీపీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల రత్న శంకర్ నాయక్, గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఆకుముల శ్రీనివాసరెడ్డి కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన గ్రామం నుండి అందరం కలిసికట్టుగా పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు, గ్రామ సచివాలయ సిబ్బంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దర్శి బ్రేక్ ఇన్స్‌పెక్టర్ పి రవి కుమార్‌కు ఉత్తమ అవార్డు



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డుల ప్రధానం జరిగింది. ఉత్తమ సేవలు అందించినందుకు గాను దర్శి బ్రేక్ ఇన్స్‌పెక్టర్ పి రవికుమార్‌కు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామాదర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## వెంగమాంబ సన్నిధిలో జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి






(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 26)

నర్రవాడ వెంగమాంబ అమ్మవారి సన్నిధిలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం తన మిత్రబృందంతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది శేష వస్త్రంతో సత్కరించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు సాయి బ్రహ్మం, గద్దె సునీల్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు.
దేశంలో మనువాద రాజ్యాంగం అమలు కాకుండా
ప్రజాస్వామిక వాదులు, వామపక్ష లౌకికవాదులు ఏకం కావాలి
జై భీమ్ నాగేశ్వరావు పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అన్న నినాదంతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి నినాదాలు చేశారు. భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని, మానుధర్మ రాజ్యాంగం అమలులోకి వస్తుందని జై భీమ్ నాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను తుంగలో తొక్కి ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రజల మధ్య మత విద్వేషాలను రగిలిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో లౌకికవాదులు మేధావులు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు పర్రె వెంకటరావు, ప్రొఫెసర్ హర్ష ప్రీతం,లిబరేషన్ రేషన్ కాంగ్రెస్ పార్టీ బద్దకోటి లోక్ సత్తా నాయకులు రఫీ అహ్మద్, కిరణ్,దాసరి కోటేశ్వరరావు, సాలె కృపారావు, జై భీమ్ రిపబ్లికన్ పార్టీ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న అయినఓలు ఎస్ఐ కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 26)

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఐనఓలు ఎస్ఐ బీవీ.కృష్ణారావుకు కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు ప్రశంసాపత్రాన్ని బహూకరించారు.

## కమలా స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 26)

పట్టణంలోని కమల స్కూల్, వాసవి విద్యానికేతన్ నందు ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కమల స్కూల్ ఛైర్మన్ పవన్ కుమార్, వాసవి స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ కే రంగయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా ఎన్‌సిసి విద్యార్థులతో కవాతు నిర్వహించి జండా వందనం చేసి దేశభక్తి గీతాలతో దేశభక్తి చాటారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించారు. ఉపాధ్యాయులు భారత రాజ్యాంగం గురించి దేశ చరిత్ర గురించి మన సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మనం మన దేశాన్ని అన్ని విధాలా ప్రపంచంలోనే ముందడుగులో ఉంచాలని పవన్ కుమార్, రంగయ్య సూచించారు. అదే విధంగా నేడు మనీ సమాజంలో ప్లాస్టిక్ వల్ల జీవ జాతులు ఇబ్బందులకు గురి కావడం జంతువులు ఆ ప్ల్యాస్టిక్ వల్ల అనారోగ్యాలకు గురి కావడం వివరించి ప్లాస్టిక్ ను నిరోధించాలని ఏవో రంజిత్ ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య, పిఈటిలు, విద్యార్థులలో పిరమిడ్స్ వేయించి దేశభక్తిని తెలపారు.




## మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 26)

పామూరు పట్టణంలోని విరాట్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, టీడీపీ నాయకులు నొస్సం నాగేంద్ర చారిలు పాల్గొని జండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.